
కళ్లద్దాలు లేకుండానే పేపరు చదువుతూ..


ఇంటిని ఊడుస్తూ..

ఈ బామ్మ పేరు తోట రంగమ్మ. ఆమె వయస్సు దాదాపు వందేళ్లు. ఈ వయస్సులోనూ ఎంతో చలాకీగా ఉంటుంది. ఆమె తెల్లవారుజామునే నిద్రలేచి కాలకృత్యాలు తీర్చుకుని పొరక చేతపట్టి ఇంటి ఆవరణమంతా శుభ్రం చేసి కల్లాపి చల్లుతుంది. స్నానమాచరించి పూజ గదిలోకి వెళ్లి దైవప్రార్థన చేస్తుంది. వెంటనే తన ఇంటికి వచ్చిన తెలుగు దినపత్రికను చదువుతుంది. అద్దాలు లేకుండానే అతి చిన్న అక్షరాలు కలిగిన పేపరును చదవడం గమనార్హం. 60 ఏళ్లు వచ్చాయంటే కళ్లు కనపడక, కాళ్లు వంగక, బీపీ, షుగర్‌కు లోనై అష్టకష్టాలు పడుతున్న నేటి పరిస్థితుల్లో తోట రంగమ్మ ఆరోగ్య రహస్యం అందరికీ స్ఫూర్తిదాయకం.

మునిమనవళ్లు, మనవరాళ్లతో తోట రంగమ్మ



బామ్మ.. భళా..


వంట చేస్తూ..

రాజంపేట, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): పెనగలూరు మండలం నారాయణనెల్లూరు గ్రామానికి చెందిన తోట రంగమ్మ ఆరోగ్య రహస్యం నేటి యువతకు ఎంతో స్ఫూర్తి.

ఆమెకు ముగ్గురు కుమారులు. పెద్దకుమారుడు ఉపాధ్యాయుడు, రెండో కుమారుడు కండక్టర్, మూడో కుమారుడు ఎన్‌ఆర్‌ఐ. ఆమె ముగ్గురు కుమారులకు 12 మంది సంతానం. మనుమళ్లు, మనవరాళ్లు, ముని మనమళ్లు, మనవరాళ్లు బోలెడుమంది ఉన్నారు. ఈమె స్వాతంత్ర్య ఉద్యమంలో కడప పర్యటనకు వచ్చిన మహాత్మాగాంధీని, నాటి స్వాతంత్ర్య ఉద్యమంలో మన నేతలు పడ్డ కష్టాలను కళ్లారా చూశారు. ఆమె తెల్లవారుజామునే నిద్రలేచి కాలకృత్యాలు తీర్చుకుని పొరక చేతపట్టి ఇంటి ఆవరణం అంతా శుభ్రం చేసి కల్లాపి చల్లుతుంది. స్నానమాచరించి పూజ గదిలోకి వెళ్లి దైవప్రార్థన చేస్తుంది. వెంటనే తన ఇంటికి వచ్చిన తెలుగు దినపత్రికను చదువుతుంది. అద్దాలు లేకుండానే అతి చిన్న అక్షరాలు కలిగిన పేపరును చదవడం గమనార్హం. తమ తాతల కాలం నుంచి పేపరు పఠనం వారికి అలవాటు. అందువల్లే చిన్నప్పటి నుంచి వచ్చిన అలవాటును కొనసాగిస్తూ పేపరు చదువుతోంది. ఇంకో ప్రధానమైన విషయం ఆమెకు షుగర్, బీపీ లేవు. ఆమెకు ఎటువంటి వ్యాధులు లేవు. ప్రతిరోజూ తమ మనవళ్లు, మనవరాళ్లకు కావాల్సిన వంటలు చేసి పెడుతుంది. మాంసాహారమంటే మహా ఇష్టం. అందునా గుండెకాయ వేపుడంటే మరింత ఇష్టం. చిన్నప్పటి నుంచి సంగటి, కుడుములను, రాగి రొట్టెలను బాగా తింటుంది. చేపల పులుసన్నా, నాటుకోడి పులుసన్నా మరింత ప్రియం. తెచ్చిన మాంసాన్ని, చేపల పులుసును బాగా వండి అందరికీ పెడుతోంది. ఈ సందర్భంగా ఆమెను 'ఆంధ్రజ్యోతి' పలకరించగా అనేక అంశాలు ప్రస్తావించారు.

నాపేరు తోట రంగమ్మ. నేను నందలూరు సౌమ్యనాథస్వామి ఆలయం పక్కన బ్రాహ్మణవీధిలో పుట్టాను. మా తాత వకీలు గుమస్తాగా ఉండి నందలూరులో మంచిపేరు తెచ్చుకున్నారు. మా నాన్న పసుపులేటి వెంకటస్వామి. ఆయనకు ఇద్దరు భార్యలు. నన్ను చిన్నప్పటి నుంచే మా వాళ్లు బాగా పెంచుకున్నారు. మా పెద్ద కుమారుడికి 60 ఏళ్లు. నాకు 17 ఏళ్లకే పెళ్లి చేశారు. మరో ఏడేళ్ల తర్వాత నాకు ఒక ఆడబిడ్డ పుట్టి వెంటనే చనిపోయింది. మరో 13 ఏళ్లకు ముగ్గురు మగబిడ్డలు పుట్టారు. అంటే 17 ఏళ్లకు పెళ్లైతే మరో 20 ఏళ్లకు బిడ్డలు పుట్టారు. రమారమి 37 ఏళ్లకు బిడ్డలు పుట్టారు. మా పెద్దకుమారుడికి 60 ఏళ్లు. ఆయన కూడా ఇటీవల చనిపోయాడు. అంటే నాకు ఒక సంవత్సరం అటో ఇటో వందేళ్లు వచ్చాయి. నాకు ఇప్పటికీ ఎటువంటి జబ్బులు లేవు. నా భర్త తోట రామయ్య నన్ను ఎంతో బాగా చూసుకున్నాడు. 38 ఏళ్ల క్రితం మా ఆయన చనిపోయారు. మా పుట్టిల్లు, మెట్టినిళ్లు ఇద్దరూ బంధువర్గం. మా అవ్వగారి ఊరు నారాయణనెల్లూరు. వారింటిలోనే నన్ను ఇచ్చారు. నేను పుట్టినప్పటి నుంచి ఊరు ఊరంతా బాగా కలిసి ఉండేవారు. అప్పుడు కులాలు లేవు. ఎవరికన్నా ఒక బాధ జరిగితే అందరూ దానిని పంచుకుంటారు. ఏదైనా వ్యాధి వస్తే అందరూ ధర్మాసుపత్రికి వచ్చి చూపించుకుని ఇంటికి పోతారు. ఏ జబ్బు అయినా పక్కనుండోళ్లు మనతో పాటు ఆసుపత్రికి వచ్చి అభిమానంగా పలకరిస్తే ఎంతో ధైర్యం వచ్చి వ్యాధి తగ్గిపోతుంది. ఆ రోజుల్లో బాగా పంటలు పండించేవారు. ఎక్కడ చూసినా వరి, రాగి పంటలు, సంవత్సరానికి మూడుసార్లు పండేవి. కావాల్సిన ధాన్యం ఇంటిలో ఉండేది. ఇప్పుడు అభిమానం లేదు, ఆప్యాయత లేదు. పలకరించేవారు లేరు. కలిసి ఉండేవారు అసలు లేరు. ఏంటో మా చిన్నప్పటి కాలానికి ఇప్పటి కాలానికి ఎంతో తేడా. ఇప్పటికీ నేను నా మునిమళ్లు, మనవరాళ్లతో కలిసి ఆడుతూ పాడుతూ హాయిగా ఉన్నాను. కుళ్లు, కుతంత్రాలు లేకుండా అడ్డమైనవి తినకుండా సంగటి, కుడుములు నాటుకోడి ఇలాంటివి తింటూ ఉంటే ఏ జబ్బులు కూడా రావు అంటూ తన జీవన రహస్యాన్ని తెలియజేసింది.

- ఆ బామ్మ వయస్సు నిండా నూరేళ్లు
- తెల్లవారుజామునే నిద్రలేవడం.. ఇంటి పనులన్నీ చేసేయడం..
- వంటలు చేయడంలో సిద్ధహస్తురాలు
- బీపీ, షుగర్ లేదు.. కళ్లద్దాలు అసలే ఉండవు
- వందేళ్ల తోట రంగమ్మ నేటితరానికి ఆదర్శం

Sunday Special

జూదం @ పులివెందుల

- రోజూ రూ.లక్షల్లో పందెం
- పేద మధ్య తరగతి వారిపై వల
- రెండంచెల భద్రతలో జూదం
- పల్లెల్లోనూ మాయదారి మట్కా
- వైసీపీ హయాం నుంచి కొనసాగింపు

6



ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలో
ఘరానా మోసం..

- బంగారాన్ని తారుమారు చేసి డబ్బు కాజేసిన సిబ్బంది
- రుణం చెల్లించినా బంగారం ఇవ్వని వైనం
- కార్యాలయానికి తాళం వేసిన బాధిత కస్టమర్లు

6


ప్రైవేట్ ఫైనాన్స్ కార్యాలయానికి తాళాలు వేసిన బాధితులు

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు

- వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలి
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటిటౌన్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): ప్రాణం ఎంతో విలువైనదని, రోడ్డు ప్రమాదాల వల్ల ఏ ఒక్కరూ ప్రాణం కోల్పోయే పరిస్థితులు రాకుండా అధికారులు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారం రాయచోటి పట్టణంలోని జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో నిర్వహించిన 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చర్యలు చేపట్టాలన్నారు. పోలీసు, రవాణా శాఖ పక్కా ప్రణాళికతో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మద్యం తాగి, హెల్మెట్ లేకుండా, సీటు బెల్టు లేకుండా వాహనాలను నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జనాభాతో పాటు వాహనాల వినియోగం కూడా పెరుగుతున్న నేపథ్యంలో రవాణా, అనుబంధ శాఖల అధికారులు రహదారుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి వాహన ప్రమాదాలను అరికట్టే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల కూడా ప్రమాదాలు జరుగుతున్నాయని, అలాంటి వారికి ఫైన్ వేయాలని సూచించారు. తరచూ డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేయాలని తెలిపారు. రవాణాశాఖ పక్కా ప్రణాళికతో ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రమాదాలు జరగకుండా సేఫ్టీ డ్రైవింగ్ చేసిన బస్సు డ్రైవర్లను మంత్రి సన్మానించారు. అనంతరం మంత్రి ఆర్టీవో కార్యాలయ ఆవరణంలో మొక్కలు నాటి నీరు పోశారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి ప్రసాద్, రవాణా శాఖాధికారులు అనిల్ కుమార్, సుబ్బరాయుడు, మున్సిపల్ కమిషనర్ వాసు బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రేమించలేదనే కారణంతోనే దాడి

- మరొకరికి దక్కకుండా చేయాలనే ఘాతుకం
- రిమాండ్‌కు నిందితుడు గణేష్


డీఎస్పీ కార్యాలయంలో నిందితుడి వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, డీఎస్పీ కొండయ్యనాయుడు


మదనపల్లె అర్బన్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): ప్రేమోన్మాది గణేష్‌ను అరెస్టు చేసి శనివారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు తెలిపారు. డీఎస్పీ కార్యాలయంలో శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ప్రేమించలేదనే కారణంతో, తనకు దక్కనిది మరొకరికి దక్కకూడదనే ఆగ్రహంతో పథకం ప్రకారమే గణేష్ అనే యువకుడు గౌతమి సొంత ఊరైన గుర్రంకొండ మండలం, ప్యారంపల్లెకు వెళ్లి యాసిడ్ నోటిలో పోయడానికి ప్రయత్నించాడని, గౌతమి ప్రతిఘటించడంతో ముఖంపై చల్లాడని తెలిపారు. గణేష్ తనతో పాటు తెచ్చుకున్న కత్తితో తలపై, మెడపై పొడిచాడు. ఆమె ఎదురుతిరగడంతో ఆమె చేతికి, గణేష్ చేతికి కూడా గాయాలయ్యాయని ఎస్పీ చెప్పారు. ఇదిలా ఉండగా ప్యారంపల్లెకు చెందిన జనార్ధన కుమార్తె గౌతమి (22), మదనపల్లె అమ్మచెరువు మిట్టకు చెందిన మురళి కుమారుడు గణేష్ (23) ఇద్దరూ మదనపల్లె పట్టణంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ నుంచి డిగ్రీ వరకు చదువుకున్నారు. ఆ సమయంలో తనను ప్రేమించమని గణేష్ వెంటబడినా గౌతమి అందుకు అంగీకరించలేదు. ఈ నేపథ్యంలో ఈనెల 7వ తేదీ తన మేనత్త కుమారుడైన పీలేరుకు చెందిన శ్రీకాంత్‌తో ఆమెకు నిశ్చితార్థం పెద్దలు జరిపించారు. ఈ విషయం గణేష్ తెలుసుకుని శుక్రవారం ఉదయం సుమారు 6 గంటల సమయంలో గౌతమి తన సొంతూరు ప్యారంపల్లెలో ఇంట్లో ఒంటరిగా పడుకుని ఉండగా ఆమెను చంపేయాలనే ఉద్దేశ్యంతో దాడికి పాల్పడినట్లు తెలిపారు. దాడి జరిగిన వెంటనే ఆమెను మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకొచ్చి చికిత్స అనంతరం బెంగళూరుకు తరలించినట్లు తెలిపారు. నాలుగు ప్రత్యేక బృందాలతో ముగ్గురు సీఐల ఆధ్వర్యంలో దర్యాప్తు జరిపి శుక్రవారం మధ్యాహ్నం అంగళ్లు వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అన్ని సాంకేతిక, డిజటల్ నైపుణ్యం జోడించి దర్యాప్తు నిర్వహించినట్లు ఎస్పీ చెప్పారు. ఈ కేసు దర్యాప్తులో పాల్గొని నిందితుడిని వెంటనే అరెస్టు చేసిన సిబ్బందికి ఎస్పీ అభినందనలు తెలిపారు.

విద్యార్థినుల కోసం 'భరోసా' : ఎస్పీ

జిల్లాలోని ప్రతి సోషల్ వెల్ఫేర్ కళాశాలకు వెళ్లి భరోసా అనే కార్యక్రమం ద్వారా సమస్యలను పోలీసులు తెలుసుకునే విధంగా టైమ్ టేబుల్ ఇస్తున్నట్లు ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు. అంతేగాకుండా తమ సమస్యలను తెలుపుకోవడానికి కళాశాలల్లో డ్రా బాక్సులు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. బాలికలు, మహిళ విద్యార్థినుల వద్దకు మహిళా పోలీసులను పంపుతామన్నారు. ఇప్పటికే చాలా వరకు గంజాయి, మత్తు పదార్థాల వినియోగం తగ్గిందన్నారు. ఉపాధ్యాయులు, వార్డెన్లకు కూడా చెప్పలేని సమస్యలను కూడా పేరు లేకుండా తమ సమస్యను రాసి బాక్స్‌లో వేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. మైనర్లు వాహనాలను నడిపితే వారి తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని ఎస్పీ హెచ్చరించారు. ఎవరైనా వేధిపులకు పాల్పడితే వెంటనే పోలీసులకు తెలియజేస్తే స్పందించి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు, కార్యక్రమంలో టూటౌన్ సీఐ రామచంద్ర, తాలుకా సీఐ కళా వెంకటరమణ, వన్ టౌన్ సీఐ ఎరిసావలి, రూరల్ సీఐ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.


కడప-చెన్నై హైవే పక్కనే రిజిస్ట్రేషన్ అయిన సామూహిక మరుగుదొడ్ల స్థలం

ప్రభుత్వ స్థలాలు..
కబ్జాదారులకు వరాలు..



- స్థలాలిక్కడ.. రిజిస్ట్రేషన్ పక్క జిల్లాలో
- నీటి కుంట స్థలంలో అరటితోట
- పుత్తనవారిపల్లెలో వైసీపీ నాయకుల భూబాగోతం

పుల్లంపేట, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కబ్జాకు కాదేది అనర్హం అన్నట్లు వైసీపీ ప్రభుత్వంలో ఆ పార్టీ నాయకులు ఎక్కడపడితే అక్కడ కబ్జాలు చేశారు. ప్రభుత్వ భూములు, కుంటలు, చెరువులు ఇలా వేల ఎకరాల్లో కబ్జా చేసేశారు. చివరికి విలువైన ప్రభుత్వ స్థలాలను కూడా అధికారులతో కుమ్మక్కై కొట్టేశారు. ఎంతగా అంటే సామూహిక మరుగుదొడ్లు, కమ్యూనిటీ స్థలాలను కూడా వదలకుండా పక్కాగా రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారంటే భూదోపిడీకి ఎంతలా పాటుపడ్డారో అర్థం చేసుకోవచ్చు. ప్రజల అవసరాలకు ఉపయోగపడే ప్రభుత్వ భూములను ఎంచక్కా కాజేస్తున్నా అటు రెవెన్యూ అధికారులు ఇటు రిజిస్ట్రేషన్ అధికారులు పట్టించుకోకపోవడం విచారకరం. పుల్లంపేట మండలంలోని పుత్తనవారిపల్లె గ్రామంలో వైసీపీ నాయకులు భూఆక్రమాలకు తెగపడ్డారు. ఎలా అంటే ఎప్పటినుంచో ప్రజలు సామూహిక మరుగుదొడ్లకు ఉపయోగించే స్థలంపై కన్నేశారు. ప్రతి ఇంటికి ప్రభుత్వం మరుగుదొడ్లు మంజూరు చేయడంతో వాటి అవసరం లేకుండాపోయింది. దీంతో వైసీపీ నాయకులు ఆ స్థలంపై కన్నేశారు. పుత్తనవారిపల్లె గ్రామంలో కడప-చెన్నై హైవే ఆనుకొని సర్వే నెంబరు 41/2లో 27 సెంట్ల స్థలంలో సామూహిక మరుగుదొడ్లు ఉండేవి. హైవే పక్కనే స్థలం ఉండడంతో సెంటు స్థలం రెండు లక్షలకు పైగా అమ్ముతుంది. స్థలం విలువ బాగా ఉండడంతో వైసీపీ నాయకులు ఈ స్థలాన్ని కాజేసేందుకు ప్రయత్నాలు చేశారు. పుల్లంపేట మండలంలో పనిచేసే ఓ సచివాలయ సర్వేయర్ ఇందుకు బాగా సహకరించాడన్న ఆరోపణలు ఉన్నాయి. ఇందుకు నిదర్శనం వైసీపీ నాయకుల అనుచరుల పేర్లతో పాటు సర్వేయర్ కుటుంబ సభ్యుల పేరుతో 12 సెంట్ల స్థలం రిజిస్ట్రేషన్ కావడమే. సర్వేయర్ కుటుంబ సభ్యులు మాత్రం పుల్లంపేటలో రిజిస్ట్రేషన్ చేయించుకుంటే అంతకుముందే వైసీపీ నాయకులు పక్క జిల్లా రేణిగుంటలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు.

ఇది కాకుండా సర్వే నెంబరు 45/7బిలో 6 సెంట్ల స్థలాన్ని 1983లో కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు కేటాయించారు. దీనిని కూడా వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు నాయకులు తమ అనుచరుల పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఇద్దరు బావ బావమరిది పేర్లతో ఒకరికొకరు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. లింకు డాక్యుమెంట్లు లేకుండానే ఇవి ఎలా రిజిష్టర్ అయ్యాయో, ఎందుకు చేశారో రిజిస్ట్రేషన్ అధికారులకే తెలియాలి. రిజిస్ట్రేషన్ చేయించుకున్న తర్వాత ఆ ప్రభుత్వంలోనే మరొకరికి అమ్మేశారు. ఇకపోతే గ్రామ సమీపంలో ధర్మాకుంట ఉంది. ఈ కుంట సర్వే నెంబరు 19లో 33 ఎకరాలు ఉంది. వైసీపీ నాయకులు దీనిని కూడా వదల్లేదు. నాలుగు ఎకరాల కుంటను కబ్జా చేసి అరటి తోట వేసేశారు. వీటన్నింటిపైన ఇటీవల జరిగిన రెవెన్యూ సదస్సులో అధికారులకు విడివిడిగా ఫిర్యాదులు చేశారు. అధికారులు చెరువుకు హద్దులు చూపడంతో ఆక్రమణ నిజమేనని తేలింది. అయినా ఆ తర్వాత కూడా అరటి పిలకలు నాటడం గమనార్హం. గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలు భూకబ్జాలపై ప్రజలు ఫిర్యాదు చేస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం తూతూ మంత్రంగా విచారణ చేసి వదిలేస్తున్నారు. ఎన్నిమార్లు ఫిర్యాదు చేసినా అధికారుల్లో చలనం లేకపోవడంతో భూ అక్రమాలకు అంతులేకుండాపోతోంది. దీనిపై తహశీల్దారు అరవిందకిషోర్ మాట్లాడుతూ గ్రామ కంఠాలు రిజిస్టర్ అవుతున్నాయని చెప్పడం జరిగింది.


రిజిస్ట్రేషన్ అయిన కమ్యూనిటీ హాల్‌కు కేటాయించిన స్థలం ఇదే


నీటికుంటను ఆక్రమించి నాటిన అరటి పిలకలు

జిల్లాను స్వచ్ఛంగా ఉంచుదాం : డీఆర్వో

రాయచోటి (కలెక్టరేట్), ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): జిల్లాను స్వచ్ఛంగా ఉంచేందుకు స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాల్లో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్‌రావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశాల మేరకు డీఆర్వో, ఏవో, వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, సిబ్బంది, కలెక్టరేట్‌లో ఉన్న వివిధ శాఖల అధికారులు, సిబ్బంది కలెక్టరేట్ కార్యాలయ పరిసరాల్లో మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను నిర్వహించారు. కలెక్టరేట్ పరిసరాల్లో ఉన్న చెత్తను, ప్లాస్టిక్‌ను ఏరి వేసి శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు కూడా వారి కార్యాలయాల్లో స్వచ్ఛ దివస్ పాటించి శుభ్రత కార్యక్రమాలను చేశారు. అనంతరం డీఆర్వో మాట్లాడుతూ రాష్ట్రాన్ని పరిశుభ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతూ దేశంలో అగ్రస్థానంలో నిలిపే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం అమలుకు ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు. ఈ క్రమంలో ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో నాగభూషణం, వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, సిబ్బంది, కలెక్టరేట్‌లో ఉన్న వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


కలెక్టరేట్‌లో శుభ్రం చేస్తున్న డీఆర్వో మధుసూదనరావు, తదితరులు

జూదం.. @పులివెందుల

పేకాట శిబిరాలు నిర్వహించే కనంపల్లె సమీపంలోని ఓ ప్రాంతం



- రోజు రూ.లక్షల్లో పందెం
- పేద మధ్య తరగతి వారిపై వల
- రెండంచెల భద్రతలో జూదం
- పల్లెల్లోనూ మాయదారి మట్కా
- వైసీపీ హయాం నుంచి కొనసాగింపు

ఇద్దరు ముఖ్యమంత్రులను అందించిన పులివెందుల జూదానికి అడ్డాగా మారిపోయింది. రెండంచెల భద్రతలో యథేచ్ఛగా సాగుతోంది. అటు పట్టణంలో, ఇటు గ్రామాల్లోనూ మాయదారి మట్కా, జూదం చొచ్చుకుని పోతున్నాయి. ముఖ్యంగా వైసీపీ హయాం నుంచీ పేకాట, మట్కాకు కేరాఫ్‌గా పులివెందుల మారిందనడంలో సందేహం లేదు. పులివెందుల ప్రాంత శివారులో జరుగుతున్న పేకాట స్థావరాలకు అనంతపురం జిల్లా నుంచి భారీ సంఖ్యలో వచ్చి జూదం ఆడి జేబులు ఖాళీ చేసుకుని వెళుతున్నారు. పేకాట, మట్కా నిర్వహిస్తున్న వారు లక్షలు వెనకేసుకుంటున్నారు.

పులివెందుల టౌన్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): పులివెందులలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట పడడంలేదు. వైసీపీ పాలనలో పేకాట, మట్కా, జూదం మూడు పువ్వులు ఆరుకాయలుగా నడిచాయి. ముఖ్యంగా పులివెందులలో వెలమవారిపల్లె, వెంకటాపురం, ఎర్రిపల్లె, కనంపల్లె, తాటివనం, నల్లపురెడ్డిపల్లె పొలాల్లో పేకాట కేంద్రాలు వెలుస్తున్నాయి. వైసీపీ, టీడీపీకి చెందిన కొందరు చోటా నేతలు పోటాపోటీగా పేకాట స్థావరాలు సాగిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పక్క జిల్లాల నుంచి వచ్చి పేకాట ఆడేవారికి ఇక్కడే కొందరు నగదు అప్పుగా ఇచ్చి అక్కడే అధిక వడ్డీలు వసూలు చేసుకుంటున్నారు. సరిహద్దు గ్రామాలైన కనంపల్లె, ఎర్రగుడి గ్రామాల్లో ఎత్తైన కొండలు, తోటలు ఉన్నాయి. వీటిని పేకాటరాయుళ్లు తమ స్థావరాలుగా మార్చుకున్నారు. రోజుకొక స్థావరంలో పేకాట శిబిరాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. దీని కోసం ప్రైవేటు వ్యక్తులతో రెండంచెల భద్రత ఏర్పాటు చేసుకున్నట్లు తెలిసింది. పేకాట శిబిరానికి వచ్చేవారి వాహనాలను రెండు కి.మీ దూరంలోనే వీరు నిలిపేస్తారు. అక్కడి నుంచి తమ వాహనాల్లో మాత్రమే పేకాటరాయుళ్లను శిబిరానికి తీసుకెళ్తారు. అనంతపురం, తాడిపత్రి, ముదిగుబ్బ, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు నుంచి అధికంగా పేకాటరాయుళ్లు వస్తున్నట్లు సమాచారం. ఈ శిబిరాల విషయం పులివెందుల పోలీసులకు తెలిసినా దాడులు చేయడం లేదన్న విమర్శలున్నాయి. దాడులు చేసినా కొండంత దొరికితే గోరంత చూపుతున్నారు.

యథేచ్ఛగా మట్కా..

నల్లపురెడ్డిపల్లె, ఎర్రిపల్లె, నగిరిగుట్ట, కనుంపల్లె, అచ్చివెల్లి, ఎర్రిపల్లె, చిన్నరంగాపురం గ్రామాల్లో మట్కా ఎక్కువగా నడుస్తోంది. చిన్నపాటి బుకింగ్‌ల మొదలు వెయ్యి రూపాయల నుంచి పది వేల రూపాయల వరకు వసూలు చేస్తుంటారు. అలా సేకరించిన మొత్తాన్ని కీలక వ్యక్తికి అప్పగిస్తారు. అర్ధ రాత్రి ఫలితాలు వస్తాయి. ఎవరికైనా డబ్బు వస్తే ఆ ప్రాంతంలోని బీటర్ల ద్వారా డబ్బు పంపిణీ చేస్తారు. ఎక్కువ మొత్తంలో అయితే రెండురోజుల సమయం పడుతుంది. పోలీసులు ఎక్కువగా చిన్నపాటి బీటర్లనే అరెస్టు చేస్తుంటారు. ప్రస్తుతం పులివెందుల నుంచి గుత్తి, గుంతకల్లు వరకు బీటర్లు వాహనాల్లో ప్రయాణం సాగిస్తూ సెల్‌ఫోన్ ద్వారా మట్కా నిర్వహిస్తున్నట్లు సమాచారం. పేద, మధ్యతరగతి వారే లక్ష్యంగా ఇక్కడ మట్కా సాగుతోంది. దీని ఉచ్చులో చిక్కుకుని కష్టార్జితాన్ని పోగొట్టుకుంటున్నారు. దీంతో కుటుంబాలు గుల్ల అవుతున్నాయి. తొలుత టీస్టాల్, బస్టాండు, హోటళ్ల వద్ద జరిగేది ఇప్పుడు అన్ని ప్రాంతాలకు విస్తరించింది.

టోకెన్ తీసుకుంటేనే ఎంట్రీ

అక్రమ సంపాదనకు అలవాటుపడ్డ కొందరు రహస్య ప్రాంతాల్లో స్థావరాలు ఏర్పాటు చేసుకుని జూదం ఆడిస్తున్నారు. పేకాట శిబిరాలకు ఇతర జిల్లాలకు చెందిన కొందరు వస్తున్నట్లు సమాచారం. పోలీసులు దాడి చేస్తే వారికి నగదు పట్టుబడకుండా నిర్వాహకులు పక్కాగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. దీని కోసం టోకెన్ల ద్వారా లావాదేవీలు నిర్వహిస్తున్నారు. పేకాటకు వచ్చేవారు రూ.2వేలు చెల్లించి ఎంట్రీ టోకన్ తీసుకోవాలి. తరువాత రూ.5వేల నుంచి లక్ష విలువైన టోకన్లు తీసుకోవాలి. ఆట గెలిచిన వ్యక్తులు చివరలో సెక్యూరిటీకి ఆ టోకను ఇస్తే అందుకు తగ్గ నగదు వారికి అందించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. ఎవరి వద్ద అయినా డబ్బు లేకపోతే వారితో ప్రామిసరి నోట్లపై సంతకాలు పెట్టించుకుని నిర్వాహకులే అధిక వడ్డీకి డబ్బు ఇస్తున్నట్లు సమాచారం. రోజూ 20 నుంచి 40 మంది వరకు పేకాట శిబిరాలకు వస్తున్నట్లు తెలిసింది. వీరికి మధ్యాహ్న భోజనం బిర్యానీ, సాయంత్రం టీ, బిస్కట్ సమోసా కూడా నిర్వాహకులు అందిస్తున్నారు. పులివెందుల పోలీసులకు అనుమానం రాకుండా పేకాటరాయుళ్లు రోజుకొక వాహనంలో వస్తున్నట్లు తెలిసింది.

కఠిన చర్యలు తీసుకుంటాం



మట్కా నిర్వహణపై కఠినంగా వ్యవహరిస్తాం. మట్కా, ఇతర జూద కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. గతంలో మట్కా నిర్వహించిన ప్రాంతాలపై దాడులు చేసి అరెస్టులు చేశాం. ఇంకా మట్కా సెల్‌ఫోన్ల ద్వారా నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు చర్యలు తీసుకుంటున్నాం. ఎక్కడైనా మట్కా, జూదం నిర్వహిస్తున్నట్లు సమాచారం ఇస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం.

- అర్బన్ సీఐ, నరసింహులు, పులివెందుల

యుద్ధ ప్రాతిపదికన హంద్రీ-నీవా లైనింగ్ పనులు

- పీటీఎం, బి.కొత్తకోట మండలాల్లో కాలువ లైనింగ్ పనులకు శ్రీకారం
- రూ.90 కోట్లతో పనులు ... జూన్, జూలైకల్లా కాలువల్లో నీరు పారించాలని...



పీటీఎం సమీపంలో యుద్ధప్రాతిపదికన జరుగుతున్న హంద్రీ-నీవా కాలువ లైనింగ్ పనులు

పెద్దతిప్పసముద్రం ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : గత వైసీపీ పాలనలో నిర్లక్ష్యానికి గురైన హంద్రీ-నీవా కాలువ పనులు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వేగంగా యుద్ధప్రాతిపదికన ముందుకు సాగుతున్నాయి. గత ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెండింగ్‌లో ఉన్న హంద్రీ-నీవా కాలువ పనులు పూర్తి చేసి కరువు ప్రాంతాలైన రాయలసీమ జిల్లాలకు సాగునీరు అందిస్తానని హామీ ఇచ్చారు. ఆ మేరకు ఉమ్మడి అనంతపురం జిల్లాలో హంద్రీ-నీవా ప్రధాన కాలువ లైనింగ్ పనులకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగానే హంద్రీ-నీవా పుంగనూరు బ్రాంచి కెనాల్‌కు రూ. 473 కోట్లతో లైనింగ్ పనులకు నాగార్జున కన్‌స్ట్రక్షన్ (ఎన్.సి.సి) వారు శ్రీకారం చుట్టారు దీంతో లైనింగ్ పనులు మండలంలోని పెద్దతిప్పసముద్రం, బి.కొత్తకోట మండలాల్లో యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి. అనంత జిల్లా సరిహద్దు అయిన గుడ్డంపల్లె నుంచి పెద్దతిప్పసముద్రం మండలంలోని కొత్తపల్లె సమీపంలో గల పంప్ హౌస్ నుంచి బి.కొత్తకోట మండలంలోని గట్టు సమీపంలోని తరిగోడు వద్ద గల పంప్ హౌస్ వరకు రూ. 90 కోట్ల వ్యయంతో పనులు జరుగుతున్నాయి. పెద్దతిప్పసముద్రం మండలంలోని సొన్ను వారిపల్లె క్రాస్, బి.కొత్తకోట మండలం శెట్టిపల్లె వద్ద, బీసీ కాలనీ సమీపంలోని కానుగులకుంట , బి.కొత్తకోట మదనపల్లె ప్రధాన రహదారి, అక్కడి నుంచి గట్టు సమీపంలోని తరిగోడు వద్ద గల ఎత్తిపోతల వరకు ఈ లైనింగ్ పనులు వేగవం తంగా జరుగుతున్నాయి. గుత్తేదారులు ఈ లైనింగ్ పనులను మే నెలాఖారుకు పూర్తి చేసి జూన్ లేదా జూలై నెలాఖరులోగా హంద్రీ-నీవా కాలువల ద్వారా నీటిని విడుదల చేసేందుకు కూటమి ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు హంద్రీ-నీవా కాలువ ఎస్‌ఈ రాజగోపాల్ తెలిపారు.

సోలార్ రూఫ్‌టాప్‌లకు రూ.5.72 లక్షల విరాళం

- అర్చన విద్యాసంస్థల దాతృత్వం అభినందనీయం
- కలెక్టర్ చామకూరి శ్రీధర్



కలెక్టర్‌కు చెక్కు అందజేస్తున్న మదన్‌మోహన్‌రెడ్డి

రాయచోటి (కలెక్టరేట్), ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): నిరుపేదల ఇంటి గృహాలపై సూర్యఘర్ పథకం కింద విద్యుత్ సౌకర్యం కల్పించడానికి సామాజిక బాధ్యత కింద సోలార్ రూఫ్ టాప్ ప్యానెళ్ల ఏర్పాటు నిమిత్తం అర్చన విద్యాసంస్థల యాజమాన్యం ముందుకు రావడం అభినందనీయమని కలెక్టర్ చామకూరి శ్రీధర్ తెలిపారు. శనివారం కలెక్టర్ ఛాంబర్‌లో రాయచోటి అర్చన విద్యాసంస్థల కరస్పాండెంట్ మదన్‌మోహన్‌రెడ్డి రూ.5,72,512 విలువ గల చెక్కును కలెక్టర్‌కు అందజేశారు. ఈనెల 1వతేదీ సంబేపల్లెలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటించిన నేపథ్యంలో నలుగురు పేదల ఇళ్లపై ఏర్పాటు చేసిన 2 కిలోవాట్ సామర్థ్యం గల సోలార్ రూఫ్ టాప్ ప్యానెళ్లను ముఖ్యమంత్రి ప్రారంభించారు. సామాజిక బాధ్యత కింద ఆ సోలార్ రూఫ్‌టాప్ ప్యానెళ్ల ఖర్చును భరించేందుకు అదేరోజు అర్చన విద్యాసంస్థల కరస్పాండెంట్ ముందుకు వచ్చారు. ఈ మేరకు శనివారం అందుకు సంబంధించిన చెక్కును కలెక్టర్‌కు అందజేశారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన అర్చన విద్యాసంస్థల కరస్పాండెంట్‌ను కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో అర్చన విద్యాసంస్థల ప్రతినిధి భరత్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలో ఘరానా మోసం..

- ఖాతాదారుల బంగారాన్ని తారుమారు చేసి డబ్బు తీసుకున్న సిబ్బంది
- రుణం చెల్లించినా బంగారం ఇవ్వడానికి మీనమేషాలు
- కార్యాలయానికి తాళం వేసిన బాధిత కస్టమర్లు
- పోలీసుల జోక్యంతో తాత్కాలిక బ్రేక్



ప్రైవేట్ ఫైనాన్స్ కార్యాలయానికి తాళాలు వేసిన బాధితులు



కార్యాలయం లోపల తనిఖీలు చేస్తున్న సంస్థ ప్రతినిధులు

బి.కొత్తకోట, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): క్షణాల్లో గోల్డ్ లోన్ పొందండి...గ్రాము బంగారానికి అధిక శాతం నగదు తీసుకోండి.. అని ఊదరగొట్టే ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలలో బంగారు రుణాలు తీసుకోవచ్చా? అక్కడ మన నగలు భద్రమేనా? అంటే భద్రం కాదనే అనాల్సివ స్తోంది. తాజాగా బి.కొత్తకోటలో ఇలాంటి ఫైనాన్స్‌సంస్థ సిబ్బంది చేసిన నిర్వాకం ఆ సంస్థకు మచ్చ తెచ్చింది. బి.కొత్తకోట పట్టణంలోని రంగసముద్రం రోడ్డులో నున్న ఓ ప్రైవేటు ఫైనాన్స్ సంస్థ ఘరానా మోసం వెలుగుచూసింది. ఈ ఫైనాన్స్‌లో ఏదో గూడుపుఠాణి జరగుతున్నట్లు నాలుగైదు రోజులుగా లీకులు వచ్చినప్పటికీ, అలాంటిదేమీ లేదని బంగారు రుణాలలో ఎటువంటి పొరబాటు లేదని సిబ్బంది బుకాయిస్తూ వచ్చారు. ఆ ఫైనాన్స్‌లో బంగారు కుదువపెట్టి రుణాలు తీసుకున్న వారిలో అనుమానాలు, అభద్రతాభావం ఎక్కువ అవడంతో శనివారం పలువురు కస్టమర్లు అక్కడికి చేరుకొని తమ బంగారునగలపై ఆరా తీశారు. రుణం తీసుకున్న సొమ్ము తిరిగి చెల్లించినప్పటికీ నగలు ఇవ్వడానికి ఫైనాన్స్ సిబ్బంది కథలు చెపుతుండటంతో వారి అనుమానాలు మరింత బలపడ్డాయి. దీంతో వారు సిబ్బందితో గొడవకు దిగారు. తమ బంగారునగలు ఇప్పుడే ఇవ్వాలని నిలదీశారు. ఇచ్చే పరిస్థితి లేకపోవడంతో సిబ్బందితో తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది. సహనం కోల్పోయిన కొందరు కస్టమర్లు ఫైనాన్స్ కార్యాలయ గేట్లు మూసి తాళాలు వేశారు. సిబ్బంది బయటకు రాకుండా అడ్డుకున్నారు. ఈ బ్రాంచిలో జరిగినట్టు భావిస్తున్న అక్రమాలపై ఆ సంస్థ ఆడిట్ బృందం నాలుగురోజులుగా విచారణ చేపట్టినా వ్యవహారం ఇంకా కొలిక్కి రాలేదు. ఈ బ్రాంచిలో పనిచేస్తున్న మేనేజర్ తో పాటు మరోఇద్దరు సిబ్బంది కుమ్మక్కై కస్టమర్లు బంగారునగల పై తీసుకున్న రుణమొత్తాన్ని చెల్లించినా దానిని వారి గోల్డ్‌లోన్‌కు జమచేయకుండా, మ్యాన్యువల్ రసీదులిచ్చి ఆ నగదును తమ సొంత అవసరాలకు వా డుకున్నారని, నగలపై కస్టమర్ తీసుకున్న మొత్తానికి అదనంగా మరికొంత వారు తీసుకోవటం, కొన్ని నగ లు లేకుండా చేయడం లాంటి అక్రమాలకు పాల్పడినట్లు విచారణలో తేలినట్లు సమాచారం. ఇలాంటి అక్రమాలతో రూ.50లక్షల దాకా పక్కదారి పట్టినట్లు తెలుస్తోంది. ఫైనాన్స్ బ్రాంచి కార్యాలయానికి తాళాలు వేసినట్లు సమాచారం రావడంతో సీఐ జీవన్‌గంగానాథ్‌బాబు తమసిబ్బందిని పంపి బాధితులతో మాట్లాడించారు. రెండు మూడు రోజులులలో నిందితులుగా భావిస్తున్న వారిని రప్పించి, ఖాతాదారులకు న్యాయం చేస్తామని ఫైనాన్స్ సిబ్బంది హామీ ఇవ్వడంతో బాధితులు తాత్కాలికంగా శాంతించారు.

మా నగలపై అధికంగా తీసుకున్నారు..



మా చెల్లెలు పేరున ఒక నెక్లెస్ పెట్టి రూ.1,60,000 అప్పు తీసుకున్నాం. దాని మీద ఈ బి.కొత్తకోట బ్రాంచి వాళ్లు మాకు తెలీకుండా రూ.15,000 అదనంగా తీసుకున్నారు. అది కూడా కలిపి మేమే కట్టేస్తాం. మా నక్లీస్ మాకివ్వండి అంటుంటే ఇవ్వడం లేదు. ఎవరో ఇమ్రాన్ రావాలంట. అంతవరకు ఇచ్చేది కుదరదు అంటున్నారు. అది ఉందో అమ్మేశారో తెలియడం లేదు.

- చలపతి, బి.కొత్తకోట.

మా సొమ్ము ఇవ్వనందుకు తాళాలు వేశాం...



ఈ ఫైనాన్స్ బ్యాంకులో సొమ్ములు పెట్టి రూ.1,00,000 అప్పు తీసుకున్నాం. రూ.78,000 కట్టేసినాము. ఇంకా రూ.22వేలు కట్టాలి. వడ్డీతో కలిపి కట్టేస్తాము మా సొమ్ములు ఇవ్వండి అని వారం నుంచి తిరుగుతున్నాను. ఇప్పుడే ఇచ్చేకి కుదరదు అంటున్నారు. మేము ఎవరిని అడిగేది. గట్టిగా అడిగితే బయటికి పొమ్మంటున్నారు. మాకు న్యాయం చేయాలి.

- నారాయణ, బాధితుడు

రేషన్ బియ్యం స్వాధీనం



ఎన్‌ఫోర్స్‌మెంట్‌శాఖ స్వాధీనం చేసుకున్న బియ్యం

సిద్దవటం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : అక్రమంగా నిలువ చేసిన రేషన్ బియ్యాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది స్వాధీనం చేసుకున్నట్లు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి బాల గంగాధర్ రెడ్డి తెలిపారు. మూలపల్లె గ్రామం బత్తల చిన్నక్కకు చెందిన మామిడితోటలోని ఓ గదిలో రేషన్ బియ్యం నిల్వ చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ అడిషనల్ ఎస్పీ జి.శ్రీనివాసరావుకు సమాచారం అందడంతో శుక్రవారం దాడులు నిర్వహించి 483 బస్తాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. పంచనామా నిర్వహించిన అనంతరం శనివారం ఒంటిమిట్ట పౌరసరఫరాల గోదాముకు తరలించామని తెలిపారు. జంగాలపల్లె గ్రామ పంచాయతీ కమ్మపాళెం గ్రామానికి చెందిన రాజు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామని, పట్టుబడ్డ రేషన్ బియ్యం విలువ రూ. 8,76,160 ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దారు సౌజన్య, వీఆర్వో గౌస్ తదితరులు పాల్గొన్నారు.

కోడి పందెం కేంద్రంపై దాడులు

సిద్దవటం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వంతాటిపల్లె గ్రామ సమీపంలోని ముళ్లపొదల్లో కోళ్ల పందేలు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో శనివారం దాడులు నిర్వహించినట్లు ఒంటిమిట్ట సీఐ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆరుగురిని అదుపులోకి తీసుకుని, 2960 రూపాయలు , ఒక కోడి, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి ఎస్ఐ శివప్రసాద్, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

డెకరేషన్ చామంతి పూల తోటలు లాభదాయకమే..

కరువు గడ్డపై ఆదాయపు పంట



కలిచెర్ల సమీపంలో డెకరేషన్ చామంతి పూల తోట



పెద్దమండ్యం,ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి) రాయలసీమ జిల్లాలలో డెకరేషన్ చామంతి పూల తోటల సాగు లాభదాయకంగా మారింది. గతంలో ఉత్తర భారతదేశంతో పాటు నగర ప్రాంతాలలో డెకరేషన్ పూల తోటలు సాగులో ఉండేవి. కానీ మూడు నెలల క్రితం నెట్‌ఎల్లో రకం చామంతీ పూల తోటను మన ప్రాంతంలో కూడా సాగు చేయడం విశేషం. ఈ పంట సాగుకు మొగ్గు చూపిన రైతన్నలు లాభాలు గడియిస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. పెద్దమండ్యం మండలం కలిచెర్లకు చెందిన రైతు షేక్ అజంతుల్లా కుమారుడు అబ్దుల్లా అగ్రికల్చరర్ ఉదోగ్యం వదిలి వ్యవసాయం వైపు మొగ్గు చూపాడు. తనకు ఉన్న 6 ఎకరాలలో డెకరేషన్ చామంతీ పూల తోట సాగుకు శ్రీకారం చుట్టాడు. ఒక ఎకరం డెకరేషన్ చామంతి పూలమొక్కల సాగుకు రూ.3లక్షల పెట్టుబడితో 10 వేల మొక్కలు నాటారు. ఈ పూల తోట మొక్కలు ఎదుగుదల, పంట మంచి దిగుబడి కోసం ప్రారంభ దశలో 30 రోజులు సస్యరక్షణ పద్ధతులు అవలంబించారు. దీంతో పూలతోట పెరుగుదల, నాణ్యమైన పూలు మంచి దిగుబడులు సాధించినట్లు తెలిపారు. దేశంలోని కలకత్తా సిటీ నుంచి ఈ చామంతీ పూల మొక్కలు దిగుమతి చేసుకున్నారు. సాగులో మెలికలు అవలంభిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చన్నారు. వాటి మార్కెట్ చెన్నై , బెంగుళూరు, ముంబై, ఢిల్లీ నగరాల్లో ఈ పూలకు డిమాండ్ ఉంది. చామంతీ పూల తోటలు సాగుకు తోటి రైతులకు సలహాలను అందిస్తూ అబ్దుల్లా ఆదర్శంగా నిలిచారు.

డెకరేషన్ చామంతి పూలకు నగర ప్రాంతాల్లో డిమాండ్



నెట్‌ఎల్లో రకం డెకరేషన్ పూలకు చెన్నై, ఢిల్లీ, కలకత్తా వంటి నగర ప్రాంతంలో మంచి డిమాండ్ ఉంది. ఈ చామంతీ పూలు నాణ్యత బట్టి మార్కెట్ కిలో ధర రూ. 100 నుంచి రూ 150 పలుకుతోందన్నారు. ప్రస్తుతం పెళ్లిలకు, మహాశివ రాత్రి ఉత్సవాలకు నగర ప్రాంతంలో ఎక్కువ ఆసక్తి కనబరుస్తారు. . ఈ రకం చామంతీ పూలు తోటలు సాగు చేసుకోవడానికి మన రైతులు దృష్టి సారిస్తే లాభాలు పొందవచ్చును. త్వరలో చామంతీ పూలు కోతలు ప్రారంభిస్తాం.

-షేక్ అబ్దుల్లా, రైతు, కలిచెర్ల, పెద్దమండ్యం మండలం

'చిన్నపోతుల' నీటినిల్వ కల

వృథాగా పోతున్న 200 క్యూసెక్కుల వర్షం నీరు

ప్రాజెక్టు తయారైతే 200 క్యూసెక్కుల నీరు నిల్వ

ప్రస్తుతం 50 ఎకరాలకే అందుతున్న నీరు

కూలిన కుడి, ఎడమ కాల్వలు

అధ్వానంగా కల్వర్టులు

ప్రాజెక్టుకు మోక్షం వచ్చేనా?



ప్రాజెక్టులో నిలిచివున్న కొద్దిపాటినీరు

లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కరువు సీమలో నీటిని నిల్వ చేసి సుమారు 1000 ఎకరాల ఆయకట్టు భూములకు నీరందించే లక్ష్యంతో 8 గ్రామాల నడుమ 1990లో అప్పటి టీడీపీ ప్రభుత్వం చిన్నపోతుల పల్లె వద్ద 'చిన్నపోతుల' ప్రాజెక్టు నిర్మించారు. కాగా ఈ ప్రాజెక్టుకు శేషాచలం అడవుల నుంచి వృథాగా పోతున్న వర్షం నీరు సుమారు 200 క్యూసెక్కులు వచ్చి చేరుతుంది. అంతేకాకుండా మరో 200 క్యూసెక్కులు నీటిని నిల్వ ఉంచుకునే అవకాశం ఉంది. అయితే కుడి, ఎడమ కాల్వలు తెగిపోవడం, కల్వర్టులు కొట్టుకు పోవడంతో శేషాచల అడవుల నుంచి వచ్చిన వర్షంనీరు వృథాగా పోతోంది. దాదాపు 20 ఏ[illegible] శిథిలావస్థకు చేరుకున్న ప్రాజెక్టుతో శేషాచల అడవుల నుం చి వచ్చే 200 క్యూసెక్కుల వర్షపు నీరు వృథా గా పోతోంది. దీంతో పచ్చని పంటలతో అలరా రుతున్న చిన్నపోతులపల్లె, బిఎర్రగుడి, చంచర్ల పల్లె, మామిడిగారిపల్లె, పాశెంగొల్లపల్లె, బుర్జు పల్లె, నల్లగుట్టపల్లె, దప్పేలపల్లె, గ్రామాల పొలాలు బీడుబారిపోయాయి. నీటి నిల్వ చేసి కరువు గ్రామాలను సస్యశ్యామలం చేద్దామనుకున్న లక్ష్యం నీరుగారింది. ఫలితంగా నీటి నిల్వ కలగానే మిగిలింది. వివరాల్లోకెళితే...

లక్కిరెడ్డిపల్లె మండలంలో వర్షం వస్తే పంటలు పండాలి, లేదంటే కరువే. చిన్నపోతుల పల్లె, నడింపల్లె, ఎగువపల్లె గ్రామాల నడుమ ఓ పెద్ద ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. దీంతో రైతుల నుంచి 200 ఎకరాల భూమిని, 200 ఎకరాల ప్రభుత్వ భూమిని తీసుకుని ప్రాజెక్టు ఏర్పాటు చేశారు. ఇక్కడికి సమీపంలోని శేషాచల అడవుల్లో కురిసిన వర్షం నీటిని ఒడిసి పట్టుకుని ప్రాజెక్టులో నిల్వ చేయాలన్నదే అప్పటి టీడీపీ ప్రభుత్వం లక్ష్యం. దీంతో చిన్నపోతులపల్లె, బిఎర్రగుడి, చంచర్లపల్లె, మామిడిగారిపల్లె, పాశెంగొల్లపల్లె, బుర్జుపల్లె, నల్లగుట్టపల్లె, దప్పేలపల్లె, గ్రామాలు పచ్చని పంటలతో కళకళలాడతాయి. అంతేకాకుండా ఈ ప్రాజెక్టు నిండితే రామరాజువంక ద్వారా దిన్నెపాడు, పర్వతరెడ్డిగారి పల్లె, బెస్తపల్లె, రామాపురం మండలంలోని కల్పనాయుని చెరువులకు నీరందుతుంది. కుడికాల్వ ద్వారా చిన్నపోతులపల్లె, పాశెంగొల్లపల్లె, బి.ఎర్రగుడి, కోనంపేట వరకు, ఎడమ కాల్వ ద్వారా మామిడి గారిపల్లె, బుర్జుపల్లె, హరిజన వాడ, చంచర్ల పల్లె నల్లగుట్టపల్లె గ్రామాల వరకు నీరు పారు తుంది. ఫలితంగా కుడి, ఎడమ కాల్వల ద్వారా సుమారు వెయ్యి ఎకరాల్లో పంటలు సాగవుతాయి. లక్కిరెడ్డి పల్లె మండలానికి వెన్నెముక లాంటి చిన్నపోతుల ప్రాజెక్టు శిథిలావస్థకు చేరుకుంది. దీంతో శేషాచల అడవుల్లో కురిసిన వర్షం నీరు ఈ ప్రాజెక్టు చేరుకుని పారుతుండడంతో నీటి ఒరవడికి కుడి, ఎడ మ కాల్వలు తెగిపోయాయి. కల్వర్టులు కొట్టుకు పోయాయి. దీంతో వర్షం నీరు వృథాగాపోతోంది. ఈ ప్రాజెక్టు నీరు రామరాజు వంకకు వదిలితే దిన్నెపాడు పెద్దచెరువుకు వెళుతుంది. వర్షాకాలంలో ఈ ప్రాంతంలో వరి, వేరు శనగ పంటలు సాగు చేస్తారు. ప్రభుత్వాలు మారినప్పడల్లా ఈ ప్రాజెక్టు ఆయకట్టు రైతులు అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితంలేదని ఆయకట్టుదారులు, మలినాయుడు, వెంకటరమణ, మల్లికార్జున, రామాంజనేయులు, బాగ్యమ్మ వాపోతున్నారు. ఈ ప్రాజెక్టుకు భూములు కోల్పోయిన రైతులకు ఇంతవరకూ పరిహారం కూడా ఇవ్వలేదని మల్లికార్జున నాయుడు, శివమలినాయుడు, దేరంగుల వెంకటరమణ వివరించారు. వర్షాలు బాగా కురిసి ప్రాజెక్టుకు నీరు చేరుకున్నా నీరంతా వృథాగా పోయి రామా రాజువంక ద్వారా రామాపురం మండలం గంగనేరులో చేరుతుందని రైతులు తెలిపారు. చిన్నపోతుల ప్రాజెక్టుకు చక్రాయపేట మండలంలోని కాలేటి వాగు నుంచి 400 క్యూసెక్కుల నీటిని చంచర్లపల్లె వద్ద నున్న మొలకల చెరువు నుంచి పైపులైను ద్వారా చిన్నపోతుల ప్రాజెక్టుకు అందిస్తామని వైసీపీ ప్రభుత్వం 2022లో ప్రణాళికలు తయారు చేసినా అవి నీటిమీద రాతలయ్యాయి. ఉన్న నీటినే నిలబెట్టుకోలేక పోతుంటే కాలేటివాగు నీటిని ఎలా నిలుపుతారని రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రాజెక్టు నిండితే 200 క్యూసెక్కుల నీరు ఉంటుంది. కూటమి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుని చిన్నపోతుల ప్రాజెక్టుకు మరమతులు చేస్తే మండలంలో అర్థం గ్రామాలు సస్యశ్యామలమైతాయని ఆయకట్టు రైతులు అధికారులను కోరుతున్నారు.



తెగిపోయిన కల్వర్టు





శిథిలావస్థలో ప్రాజెక్టు తూము



మరమ్మతులకు నోచుకోని కుడికాల్వ

ప్రాజెక్టు పూర్తి చేస్తే వలస పోము



1990లో అప్పటి టీడీపీ ప్రభుత్వం చిన్నపోతుల ప్రాజెక్టును ఏర్పాటు చేసింది. ప్రస్తుతం ప్రాజెక్టు శిథిలావస్థకు చేరుకుంది. నీరుంతా వృథాగా పోతున్నాయి. ఎవరూ పట్టించుకోవడం లేదు. వెయ్యి ఎకరాల సాగునీరు వచ్చినా వచ్చినట్టే పోతోంది. కేవలం 50 ఎకరాలకు మాత్రమే నీరు అందుతున్నాయి

- వేణుగోపాల్, చిన్నపోతుల ప్రాజెక్టు చైర్మన్ చిన్నపోతులపల్లె

కలెక్టర్లు ఎందరు వచ్చినా...



2006 నుంచి ఎందరో కలెక్టర్లు వచ్చి చూస్తున్నారే తప్ప పనులు చేసిన పాపాన పోలేదు. ప్రాజెక్టు కోసం ఐదెకరాలు తీసుకున్నారు. ఇంత వరకూ పరిహారం ఇవ్వలేదు. ఎంతోమంది అధికారులు వచ్చి ఎస్టిమేషన్ వేస్తున్నారేతప్ప పనులు జరగడం లేదు కూటమి ప్రభుత్వంలోనైనా ప్రాజెక్టు పనులు చేస్తే పిడికెడు అన్నం తింటాం

- మలినాయుడు,రైతు

ఏపీవీసీ చైర్మన్‌కు వినతి పత్రం



వెటర్నరీ కౌన్సిల్ అధికారులకు వినతి పత్రం అందిస్తున్న పశువైద్య కళాశాల విద్యార్థులు

ప్రొద్దుటూరు రూరల్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): పశువైద్య కళాశాల విద్యార్థులకు ఉపకార వేతనాలు పెంచాలన్న డిమాండ్‌తో విద్యార్థులు విజయవాడలోని ఏపీ వెటర్నరీ కౌన్సిల్ చైర్మన్ లక్షుమయ్య, రిజిస్ట్రార్ ఈశ్వరరావును కలిసి తమ డిమాండ్లను తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రొద్దుటూరు, తిరుపతి, గడివిడి, గన్నవరంలోని పశువైద్య కళాశాలల నుంచి సుమారు 20 మంది విద్యార్థులు శనివారం విజయవాడలోని పశుసంవర్ధకశాఖ కార్యాలయంలో వెటర్నరీ కౌన్సిల్ అధికారులతో సంప్రదించారు. విద్యార్థులకు అందిస్తున్న స్టైఫండ్ విషయంపై చర్చిస్తూ వారి సమస్యలను ఏకరువు పెట్టారు. తమ సమస్యపై ప్రభుత్వం స్పందించి జీఓ విడుదల చేసే వరకు సమ్మెను కొనసాగిస్తామన్నారు. విజయవాడకు వెళ్లిన విద్యార్థుల్లో శివతరుణ్, మహబూబ్‌బాష, సంజన్, హరికిరణ్, సుధాకర్, తదితరులు ఉన్నారు. మిగిలిన విద్యార్థులు స్థానికంగానే కళాశాల ఆవరణలో 14వ రోజు నిరసన చేపట్టి రిలే సమ్మెను కొనసాగించారు.

విద్యుత్తు షాక్‌తో రైతు తిమ్మయ్య మృతి



మైలవరం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): మిరప పంటకు నీరు పెట్టేందుకు పొలంలో మోటరు ఆన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్తు షాక్‌తో రైతు దాసన్నగారి తిమ్మయ్య (36) అక్కడికక్కడే మృతిచెందినట్లు మైలవరం ఎస్ఐ శ్యాంసుందర్‌రెడ్డి తెలిపారు. పోలీసుల వివరాల్లోకెళితే... తొర్రివేముల వాసి తిమ్మయ్య శనివారం సాగు చేసిన మిరప పంటకు నీరు పెట్టేందుకు పొలానికి వెళ్లాడు. కాగా నీరు పారగట్టేందుకు మోటర్ ఆన్ చేయాలని స్టార్టర్‌ను ఆన్ చేస్తుండగా విద్యుత్తు షాక్‌కు గురై మృతిచెందాడు. అనంతరం పోలీసులకు సమాచారం అందడంతో సంఘటన స్థలానికి చేరుకుని జరిగిన ఘటనపై ఆరా తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జమ్మలమడుగు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడు తిమ్మయ్యకు భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

483 బస్తాల రేషన్ బియ్యం సీజ్ - వ్యక్తి అరెస్టు



రేషన్ బియ్యం సీజ్ చేసిన విజిలెన్స్ అధికారులు

కడప క్రైం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కడప రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసరు జి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు విజిలెన్స్ అధికారులు జరిపిన దాడుల్లో విక్రయానికి నిల్వ ఉంచుకున్న 483 బస్తాలు బియ్యంను సీజ్ చేసి వ్యక్తిని అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు. అందిన వివరాల మేరకు కడప సీఎస్‌డీటీలతో కలిసి శనివారం సిద్దవటం మండలం మూలపల్లిలోని బత్తుల పుల్లమ్మ మ్యాంగో ఫీల్డ్ వద్ద రేకులషెడ్డులో కమ్మపాలెం వాసి మినుకు నాగరాజు పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచాడు. రవాణా చేసేందుకు సిద్దంగా ఉంచిన 483 బస్తాలు (19060 కేజీలు) బియ్యం బస్తాలు తనిఖీలో బయటపడ్డాయి. వీటి విలువ రూ.8,76,760 ఉంటుందన్నారు. రేషన్ బియ్యం స్వాధీనం చేసుకుని నాగరాజును పోలీసులకు అప్పగించగా అతనిపై 6(ఎ) కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

గంజాయి స్వాధీనం - వ్యక్తి అరెస్టు

పోరుమామిళ్ల, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న కె.రమణయ్యను అరెస్టు చేసి అతని నుంచి రూ.10వేలు విలువైన 1081 గ్రాములు బరువు గల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. శనివారం స్థానిక పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరులతో వారు మాట్లాడుతూ పంచాయతీ చిదానందనగర్‌కు చెందిన రమణయ్యను అరెస్టు చేసి అతని వద్ద నుంచి గజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు.

విషపు గుళికలు తిని వ్యక్తి మృతి

ఖాజీపేట, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): బుడ్డాయపల్లె వాసి యన్నం రాజశేఖర్ (39) విషపు గుళికలు తిని మృతిచెందాడు. రాజశేఖర్‌కు అప్పులు అధికంగా ఉండడంతో మనస్థాపం చెంది పంటలకు వినియోగించే విషపు గుళికలు తినడాన్ని గమనించిన చుట్టుపక్కలవారు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మోహన్ తెలిపారు.

టిప్పర్లు స్వాధీనం

పోరుమామిళ్ల, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ అధికారుల అనుమతి లేకుండా మట్టిని తరలిస్తున్న లోడు కలిగిన మూడు టిప్పర్లు, రెండు టిప్పర్లు ఖాళీ టిప్పర్లను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. శనివారం ఆరులేన్ల రహదారికి కొందరు ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తరలిస్తుండగా వాటిని స్వాధీనం చేసుకుని తహసీల్దారు కార్యాలయానికి తరలించారు. ఈ విషయమై తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ టిప్పర్లకు ఎలాంటి అనుమతులు లేవని, వాటిని మైనింగ్ అధికారులకు అప్పజెప్పనున్నట్లు ఆయన తెలిపారు.

మిట్ట వెంకటగారి ఇంట పెళ్లిసందడి

వేడుకగా ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి కుమారుడి వివాహం





నూతన దంపతులు సుధీర్‌కుమార్‌రెడ్డి, లక్ష్మి మౌనికలతో వరుడి తండ్రి ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, తల్లి శ్రీదేవి, బావ తేజ్‌దీప్‌రెడ్డి, అక్క సాయి సుజిత - లక్ష్మిమౌనిక తల్లి ద్వారంపూడి అనిత, తండ్రి ద్వారంపూడి ఈశ్వరరెడ్డి, అన్న వెంకటరెడ్డి



నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న వివిధ విద్యాసంస్థల అధినేతలు, రాజకీయ నాయకులు

కడప ఎర్రముక్కపల్లె, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కడప నగరం అక్కాయపల్లెలోని సాయిబాబానగర్ వాస్తవ్యులు, సాయిబాబా విద్యాసంస్థల సీఈఓ మిట్ట వెంకటగారి శ్రీదేవి, సాయిబాబా విద్యాసంస్థల చైర్మన్, కడప, అనంతపురం, కర్నూలు జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మిట్ట వెంకటగారి రామచంద్రారెడ్డి తనయుడు, సాయిబాబా విద్యాసంస్థల వైస్‌చైర్మన్ మిట్ట వెంకటగారి సాయి సుధీర్‌కుమార్‌రెడ్డి, రాజమండ్రి వాస్తవ్యులు ద్వారంపూడి అనిత, ద్వారంపూడి ఈశ్వరరెడ్డి కుమార్తె లక్ష్మిమౌనికరెడ్డి వివాహం శనివారం తెల్లవారుజాము 4.45 నుంచి 6.15 గంటలలోగా అంగరంగ వైభవంగా జరిగింది. వివాహం కడప నగరం బైపాస్ రోడ్డు రామాంజనేయపురం వద్ద గల మేడా రఘునాథరెడ్డి కన్వెన్షన్ సెంటర్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విచ్చేసి నూతన వధూవరులు సాయిసుధీర్‌కుమార్‌రెడ్డి, లక్ష్మిమౌనికను ఆశీర్వదించారు. కార్యక్రమంలో కడప ఎంపీ వై.ఎస్.అవినాష్‌రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే అమర్‌నాథ్‌రెడ్డి, మేయర్ సురేష్‌బాబు, మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, మాజీ ఎంఎల్‌ఏలు శ్రీకాంత్‌రెడ్డి, రఘురామిరెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, వివిధ ప్రాంతాల ఎమ్మెల్సీలు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన అపుస్మా నేతలు, శంకర్‌స్కూల్ అధినేత ఎస్.వి జయకుమార్, పీఆర్‌ఆర్‌ఎం ఎడ్యుకేషనల్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.గౌతమ్ కుమార్‌రెడ్డి, జగతి మాంటిస్సోరి ఇంటర్నేషనల్ స్కూల్ అధినేత లేవాకు నితీష్‌రెడ్డి, సిద్దార్థ స్కూల్ అధినేత ఎస్.లక్షుమయ్య, సుధా బుక్ సెంటర్ అధినేత యు.శేఖర్, కృపా డ్రస్సెస్ అధినేత రమేష్, గుంటూరు షిర్డీ బుక్‌డిపో అధినేత, విజయవాడ ఎస్.ఆర్. పబ్లికేషన్స్ అధినేత, విజయవాడ శస్త్ర జూనియర్‌కాలేజ్ అధినేత, హైదరాబాద్ ఎడోస్ అధినేత లక్ష్మికాంత్, వివిధ విద్యాసంస్థల యజమానులు, నాయకులు, శ్రేయోభిలాషులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

ఏకాగ్రతతో డ్రైవింగ్ చేయాలి

రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపు సభలో జడ్జి స్వర్ణప్రసాద్



సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి స్వర్ణ ప్రసాద్

కడప మారుతీనగర్, ఫిబ్రవరి 15, (ఆంధ్రజ్యోతి): రోడ్డుపై ప్రయాణికులతో బస్సు నడిపే సమయంలో ప్రతి డ్రైవర్ ఏకాగ్రతతో డ్రైవింగ్ చేయాలని జడ్జి స్వర్ణ ప్రసాద్ సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఆర్‌ఎం కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపు సభలో ఆయన మాట్లాడుతూ వాహనాల్లో రోడ్డుపై వెళ్లే సమయంలో సెల్‌ఫోన్‌లో మాట్లాడడం మంచిది కాదన్నారు. రెప్పపాటులో ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయని, అప్రమత్తంగా వుండాల్సిన బాధ్యత ప్రతి వాహన డ్రైవర్లపై వుందన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం చాలా ప్రమాదమన్నారు. కొందరు డ్రైవర్లు వాహనం ఎక్కే ముందు బాగానే వుంటారని, మార్గమధ్యలో ఎక్కడో ఒక చోట తాగి వాహనాలు నడపడం ఫ్యాషన్‌గా మారిందన్నారు. అలాంటి వారిపై చట్టపర చర్యలు తప్పవన్నారు. ఎస్పీ అశోక్‌కుమార్ మాట్లాడుతూ ప్రజల్లో ఆర్టీసీ పట్ల చాలా గౌరవం ఉందన్నారు. తాను కాలేజీకి వెళ్లే రోజుల్లో ఒక ఆర్టీసీ డ్రైవర్ పట్ల పూర్తి నమ్మకంతో అతను నడిపే బస్సులోనే ప్రయాణం చేశానన్నారు. అంతలా ఆర్టీసీ అన్నా, ఉద్యోగులన్నా విశ్వాసం వుందన్నారు. ఆర్టీసీ ఈడీ చంద్రశేఖర్, మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం టూ వీలర్ దారులే మృత్యువాత పడుతున్నారన్నారు. 306 రోజుల్లో జోన్ వ్యాప్తంగా గల 8 జిల్లాల్లో 233 ప్రమాదాలు జరిగాయన్నారు. ఇందులో 133 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. వీరిలో 55 మంది టూవీలర్ నడిపే వారుకాగా మరో 35 మంది పాదచారులున్నారన్నారు. అనంతరం ప్రమాద రహిత డ్రైవర్లుగా రాష్ట్ర, కడప జోనల్, జిల్లా, డిపో స్థాయిలో ప్రదమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఆర్.ఎం గోపాల్‌రెడ్డి, ఆర్టీసీ అద్దెబస్సుల సంక్షేమ సంఘం నేత అధికారులు పాల్గొన్నారు.

గల్ఫ్ ఆశలు అనంతలోకాల్లో

గల్ఫ్ కెళ్లిన మూడునెలల్లోనే మృత్యువాత



విలపిస్తున్న కుటుంబ సభ్యులు, కువైట్ ఆస్పత్రిలో...

ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): పిల్లలు ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానాల్లో ఉండాలని ఆశయం అనంత లోకాల్లో కలిసింది. ఓబులవారిపల్లె మండలం చిన్నఓరంపాడు పంచాయతీ సీఓ కమ్మపల్లె హరిజనవాడ వాసి కొప్పల రవికుమార్(39) గల్ఫ్‌దేశంలో మృత్యువాత పడ్డాడు. కొప్పల పెంచలయ్యకు వ్యక్తికి ఇద్దరు కుమారులు. భార్య కొంతకాలం కిందట అనారోగ్యంతో మృతి చెందింది. వీరిలో రవికుమార్ ఇంటర్ చదివి పదేళ్ల కిందట కువైట్ వెళ్లి వచ్చాడు. అనంతరం వివాహం చేసుకుని పొలంలో తమలపాకు సాగు చేస్తూ జీవనాధారం కొరకు ఆటో, జీపు నడుపుతూ కుటుంబాన్ని పోషించేవాడు. ముగ్గురు పిల్లల చదువు కోసం డబ్బు సరిపోక వ్యవసాయాన్ని వదిలిపెట్టి, వాహనాలను అమ్మి 2024 నవంబరు 26న గల్ఫ్‌దేశానికి పయనమయ్యారు. అక్కడ షేక్ ఇంట్లో పనిచేస్తూ, మరికొంత డబ్బు వెచ్చించి బయట పనులు చేసేందుకు సిద్ధమై సెంట్రింగ్ పనులకు కుదిరాడు. కొన్ని రోజులుగా పనులకు వెళుతూ కష్టమైనా నెట్టుకొస్తుండేవాడు. పనులు చేసే క్రమంలో పని ప్రదేశంలో కాలుజారి కింద పడడంతో ఫిబ్రవరి 12న మృతిచెందాడు. దీంతో కువైట్‌లో ఉన్న తమ్ముడు శ్రీనివాసులు ద్వారా ఇంటివద్ద ఉన్న తండ్రి, కుటుంబ సభ్యులకు సమాచారం చేరవేశారు. కువైట్ నుంచి మూడు రోజుల అనంతరం శవాన్ని తీసుకుని తమ్ముడు శనివారం గ్రామానికి వచ్చాడు. విషయం తెలుసుకున్న కుటుంబీకులు, భార్య తండ్రి, పిల్లలు శోకాలు చూపరులను కంటతడి పెట్టించింది.

ఇంకుడు గుంతలతో భూగర్భ జలాల సంరక్షణ!

● మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రామాపురం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): ఇంకుడు గుంతలతో భూగర్భ జలాల సంరక్షణ సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల ముందు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సూచించా రు. మండలంలోని నల్లగుట్టపల్లి పంచాయతీలో శని వారం ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుత బీసీ కాలనీలో గంగమ్మ ఆలయ నిర్మాణానికి శనివారం భూమిపూజ చేశారు. సమీపంలోనే ఇంకుడు గుంతను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇంకుడు గుంతలు భూగర్భ నీటిమట్టం పెరిగేందుకు ఎంతగానో దోహదపడతాయన్నారు. అనంతరం కస్తూరి బా పాఠశాలను సందర్శించారు. పాఠశాల వెనుక ఉన్న ప్రభుత్వ భూమిని పాఠశాల ఆవరణకు మంజూ రు చేయాలని పాఠశాల సిబ్బంది ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠ శాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, పరిశ్రమలు, క్రీడా మైదానాల పరిసరాల్లో ఉన్న చెత్తన, ప్లాస్టిక్‌ను తొలగించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛదివస్ కార్యక్రమాన్ని పటి ష్టంగా అమలు చేయాలన్నారు. అన్నమయ్య జిల్లాను స్వచ్ఛ జిల్లాగా రూపొందిం చడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డీఆర్‌వో పిలుపునిచ్చారు. స్వచ్ఛఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఉపా .ది పీడీ వెంకటరత్నం, తహసీల్దార్ రామాంజనేయులు, ఎంపీడీవో జాషువా, ఏపీడీ నరేంద్ర కుమార్‌రెడ్డి, ఏపీవో పెంచలయ్య, క్లస్టర్‌ఇన్‌చార్జి అంజ నేయులు పాల్గొన్నారు. ఓబుల్‌రెడ్డిగారిపల్లెలో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న బొమ్మిశెట్టి కిరణ్‌ను మంత్రి పరామర్శించారు.



నల్లగుట్టపల్లిలో ఇంకుడు గుంతను ప్రారంభిస్తున్న రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటిటౌన్: పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్‌లో మం త్రి ప్రజాదర్బార్ నిర్వహించారు. అనంతపురం గంగ మ్మ జాతరకు రావాలంటూ నిర్వాహకులు మంత్రిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

మొక్కజొన్న సాగు.. లాభాలు బాగు..

పెనగలూరు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): చీడపీడలు, అనుకూలించని వాతావరణం తదితర కారణాలతో వ్యవసాయం కష్టంగా మారిన సమయంలో పశుగ్రాసం కొరత తీర్చి, కాసిన్ని కాసులు కళ్ల జూసే అవకాశం ఉండడంతో మండలంలోని సింగనమల, ఈటమాపురం, పొందలూరు, వెలగచర్ల గ్రామాల్లో అధికశాతం రైతులు ప్రస్తుతం మొక్కజొన్న సాగుకు మొగ్గుచూపుతున్నారు. మిగతా ఆరుతడి పంటల్లా కాకుండా మొక్కజొన్న విత్తినప్పటి నుంచీ తెగుళ్లు సోకకుండా మందులు పిచికారీ చేసుకోవడం నిరంతర పర్యవేక్షణ చేస్తే మంచి లాభాలు వస్తాయని రైతులు అంటున్నారు. కోతలు పూర్తయిన తర్వాత వ్యాపారులు వచ్చి పంటను కొనుగోలు చేస్తారని చెబుతున్నారు. ఒక ఎకరాలో మొక్కజొన్న సాగుకు సుమారు రూ.30 వేలు వ్యయమవుతోందని, అయితే 60 వేల రూపాయల దాకా రాబడి ఉంటుందని చెబుతున్నారు.

మొక్కజొన్న పంటసాగు రైతులకు ఎప్పుడూ నష్టం తీసుకురాదని అంటున్నారు. మండలవ్యాప్తంగా 50 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేస్తున్నట్లు వ్యవసాయశాఖ సిబ్బంది చెబుతున్నా అదనంగా మరో 20 ఎకరాలు ఉండవచ్చునని రైతులు అంటున్నారు.



పాత సింగనమల వద్ద కంకి దశలో ఉన్న మొక్కజొన్న పైరు

మూడెకరాల్లో సాగు చేశా..



ప్రతి ఏడాది మొక్కజొన్న సాగు చేసా.. ఈ ఏడు మూడెక రాల్లో మొక్కజొన్న వేశాను. ఖర్చులు బాగా పెరిగిపోయాయి. కోత నాటికి ఎకరాకు ఇంకో పది వేల రూపా యలు ఖర్చు వస్తుంది. ఎకరాకు 25 క్వింటాళ్లు మొక్కజొన్నలు దిగుబడి వస్తుందన్న నమ్మకం ఉంది. సగం ఖర్చులకు పోయినా సగం లాభం ఉంటుందని అనుకుంటున్నా.

- సింగనమల గంగయ్య, రైతు

రైతులకు అన్నీ తెలుసు..



ఏ పంట సాగుచేస్తే లాభాలు వస్తాయో రైతులకు బాగా తెలు సు. కొన్ని సందర్భాల్లో వారు వ్యవసాయాధికారులు, అత్యవసర మైనప్పుడే సలహాల కోసం వస్తుంటారు. ఈ ఏడాది ఈటమా పురం పాత సింగనమల వెలగచర్ల, పొందలూరు ప్రాంతాల్లో మొక్కజొన్న పంట సాగు చేసిన రైతులు ఈ క్రాప్ నమోదు కోసం మాత్రమే వ్యవసాయాధికారులను ఆశ్రయించారు.

- ఎన్‌కేవీ సుబ్రమణ్యం, వ్యవసాయాధికారి

పర్యావరణంపై అవగాహన అవసరం

రాజంపేట, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులు అవ గాహన పెంచుకోవాలని శాన్వి ఇంట ర్నేషనల్ స్కూల్ కరస్పాండెంట్, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కొం డూరు శరత్‌కుమార్‌రాజు అన్నారు. శని వారం పర్యావరణ పరిరక్షణ.. ప్రాముఖ్య త అనే అంశంపై ఆ పాఠశాలలో నిర్వహించిన సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఇంటి పరిసరాలను, పాఠశాల ఆవరణలను, విద్యార్థులే పరిశుభ్రం చేసుకుంటే దాని ఆవశ్యకత అవగతమవుతుందన్నారు. పర్యావరణం బాగుంటే అంటువ్యాధులు దరి చేరకుండా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీకి చెందిన హైడ్రో జియాలజిస్టు టి.జ్ఞానయుద్ధం, కోల్ ఇండియా కన్సల్టెంట్ కేశవరాజు, సీఈవో శంకర్‌రాజు, ప్రిన్సిపాల్ విజయనిర్మల, వైస్ ప్రిన్సిపాల్ జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

రాజంపేట టౌన్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రజలంద రి బాధ్యత అని రాజంపేట మున్సిపల్ కమిషనర్ నాగేశ్వరరావు అన్నారు. శనివారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమంపై మహిళలకు అవగాహన కల్పించారు. అనంతరం స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేయించారు. .

రాయచోటి కోర్టులో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

రాయచోటిటౌన్: పట్టణంలోని కోర్టు ఆవరణలో జిల్లా ఐదవ అదనపు జడ్జి కృష్ణన్‌కుట్టి, సీనియర్ ప్రసూన కోర్టు ఆవరణంలో చీపురు పట్టి శుభ్రం చేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండడం వలన మనిషి ఆరోగ్యంగా ఉంటాడని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలోని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ఏరియా ఆసుపత్రి నుండి బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించి ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు.

లక్కిరెడ్డిపల్లె: స్థానిక మూడురోడ్ల కూడలిలో ర్యాలీ నిర్వహించి , ప్రతిజ్ఞ చేశారు. ఎంపీడీవో రెడ్డెయ్య ఎంఈఓ చక్రేనాయక్, ఈఓఆర్‌డీ ఉషారాణి పాల్గొన్నారు

గాలివీడు: స్థానిక సరస్వతి విద్యానికేతన్ హైస్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

సంబేపల్లె : ఎంపీడీవో రామచంద్ర, ప్రధానోపాధ్యాయుడు మడితాటి నరసిం హారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. పాఠశాలలో చెత్తా చెదారం, పిచ్చిమొక్కలను తొలగించారు.

సుండుపల్లె : మండల కేంద్రానికి సమీపంలోని డంపింగ్ యార్డు వద్ద స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. రాయవరం వైద్యశాలలో ప్రతి మూడవ శనివారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి శేఖర్‌రెడ్డి తెలిపారు. వైద్యశాల ఆవరణంలో చెత్తాచెదారాన్ని తొలగించారు.



రాయచోటి కోర్టు ఆవరణను శుభ్రం చేస్తున్న జిల్లా ఐదవ అదనపు జడ్జి కృష్ణన్‌కుట్టి, న్యాయవాదులు

నందలూరు: ప్రజలు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎస్‌ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం బస్టాండు కూడలిలోని దుకాణదారులకు స్వచ్ఛ ఆంధ్రపై అవగాహన కల్పించారు.

పెనగలూరు: మండలంలోని అన్ని పంచాయతీ కార్యాలయాల పరిధిలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. సింగారెడ్డి పల్లెలో విద్యా ర్థులు ర్యాలీ నిర్వహించి, నాలుగు రోడ్ల కూడలి వద్ద మానవహారం ఏర్పాటు చేశారు.

సిద్దవటం: జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

పుల్లంపేట, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని రామసముద్రం పంచాయతీ యు. వెంకటం పల్లెకు చెందిన కె. రాజమ్మ కు శనివారం ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపి ణీ చేశారు. ఎమ్మెల్యే ఆమె ఇంటి వద్దకు వెళ్లి 1.12 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ముక్కా వరలక్ష్మి, మండల ఉపా ధ్యక్షుడు చంద్రశేఖర్‌నాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జి పోలి జగదీశ్వర్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు లింగుట్ల వెంకట రమణ, కృష్ణమనాయుడు, నారాయణ నాయుడు, నాగరాజు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్

నేటి నుంచి ఏఐటీయూసీ జిల్లా మహాసభలు

రైల్వేకోడూరు, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): ఏఐటీయూసీ జిల్లా మహాసభ లను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తుమ్మల రాధాకృష్ణయ్య, సాంబశివ కోరారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో శనివారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16, 17 తేదీల్లో రైల్వే కోడూరులో నిర్వహించనున్న ఏఐటీయూసీ జిల్లా మహా సభలకు రాష్ట్ర ఏఐటీయూసీ అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్, రాష్ట్ర , సీపీఐ కార్యవర్గ సభ్యుడు జి. ఈశ్వరయ్య, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, ఉపాధ్యక్షుడు నాగ సుబ్బారెడ్డి హాజరౌతున్నట్లు తెలిపారు. మహా సభ ప్రదర్శన, అనంతరం ఎస్ఏఎల్‌సీ ఎయిడెడ్ పాఠశాల ఆవరణలో బహిరంగ సభ జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు తుమ్మల క్రిష్ణచైతన్య, జయచంద్ర, యానాదయ్య తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి ఉత్సవాలపై ఆర్డీవో సమీక్ష

సిద్దవటం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని నిత్యపూజేశ్వరస్వామి ఆలయం వద్ద ఏర్పాట్లపై శనివారం పంచలింగాల గుడి వద్ద సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో జాన్‌ఇర్విన్ మాట్లాడుతూ కాలినడక మార్గంలో 3 వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలని, శానిటేషన్‌పై దృష్టి పెట్టాలని, విద్యుత్, తాగునీరు, పార్కింగ్ సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని, ఎండోమెంట్ సిబ్బందిని ఆదేశించారు. పంచలింగాల గుడి వద్ద 108, 104 వాహనాలు అందుబాటులో ఉండాలని, తాత్కాలికంగా టాయిలెట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

సమగ్ర రీసర్వేతో భూసమస్యల పరిష్కారం

సంబేపల్లె, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): సమగ్ర భూ సర్వేతో దశాబ్దాల నుంచి ఉన్న భూ వివాదాలు పరిష్కారం అవుతాయని ఆర్డీవో శ్రీనివాసులు తెలిపారు. శనివారం ఎస్. సోమవరం గ్రామంలో భూరీసర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ గ్రామంలో 3,896 ఎకరాల్లో రీసర్వే చేసి గ్రామ బౌండరీలను, ప్రభుత్వ భూములను గుర్తించినట్లు తెలియజేశారు. ప్రతి రైతుకు ఎల్‌పీఎం నెంబర్ కేటాయించాలని జాయింట్ ఎల్‌పీఎంలు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ హరికృష్ణ, గ్రామసర్వేయర్లు రెడ్డిశేఖర్, నవ్య, వీఆర్‌వో సౌజన్య రైతులు పాల్గొన్నారు

ప్రేమోన్మాదికి ఉరిశిక్ష వేయాలి

రాయచోటిటౌన్, ఫిబ్రవరి15(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వాలు మారినా మహిళల మీద దాడులు ఆగలేదని, మహిళల భద్రత చట్టాలు కఠినంగా అమలు చేయాలని గాయత్రి ముఖం మీద యాసిడ్ పోసి కత్తితో దాడి చేసిన ప్రేమోన్మాది గణేశ్‌ను ఉరి తీయాలని శ్రామిక మహిళా సంఘం కన్వీనర్ డీ. భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు. శనివారం రాయచోటి పట్టణంలోని నేతాజీ సర్కిల్‌లో గల హైస్కూల్ గేట్ వద్ద శ్రామిక మహిళలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిందితుడిని కఠినంగా శిక్షించడంతోపాటు, బాధితురాలికి మెరుగైన వైద్యం చేయించి వారి కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

సీఎం హామీ సాకారం

సంబేపల్లె, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫిబ్రవరి 1వ తేదీ సంబేపల్లెలో ఇచ్చిన హామీ మేరకు శనివారం కొప్పుల మంగమ్మ, గొల్ల వెంకటేశ్వర్లుకు తహసీల్దార్ సుబ్రమణ్యం రెడ్డి, హౌసింగ్ పీడీ సాంబశివయ్య ఇంటి స్థలం కేటాయించి, హద్దులు చూపించారు. బీజేపీ యువ మోర్చా నాయకుడు రేపు శివప్రసాద్, ఎంపీటీసీ సభ్యుడు రామరాజు, మండల సర్వేయర్ హరికృష్ణ, రవికుమార్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఇంటి స్థలాలు మంజూరు చేయాలి

రైల్వేకోడూరు, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలంటూ సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు సిగి చిన్నయ్య శనివారం రైల్వేకోడూరు తహసీల్దార్ మహబూబ్ చాంద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వేకోడూరు, ఓబులవారిపల్లె, పుల్లంపేట, చిట్వేలి, పెనగలూరు మండ లాల్లో చాలా మంది పేదలు కూలి పనులు చేసుకుని జీవిస్తున్నారని, అద్దెలు చెల్లించ లేక, పిల్లలను చదివించుకోలేక అగచాట్లు పడుతున్నారని తెలిపారు. చాలా మందికి రేషన్‌కార్డులు కూడా లేవన్నారు. పేదలకు ఇంటి స్థలాలతో పాటు పక్కా గృహాలు కూడా మంజూరు చేయాలన్నారు. ఇవ్వక పోతే ఉద్యమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. నాయకులు జయసింహ, సుబ్బయ్య పాల్గొన్నారు.



తహసీల్దార్ మహబూబ్‌చాంద్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

స్కేటింగ్ పోటీలో విద్యార్థిని ప్రతిభ

రైల్వేకోడూరు, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీల్లో తమ కళాశాల విద్యార్థిని ఎస్. ఆఫ్రీన్ మూడు బంగారు పతకాలు సాధించినట్లు శనివారం సాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ముత్యాల పెంచలయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13న యోగి వేమన యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో 100, 500 ప్లస్ డీ, 1000 మీటర్ల విభాగాల్లో విశేషంగా ప్రతిభ కనబరచి, ఈ నెల 24, 25, 26 తేదిల్లో మధ్యప్రదేశ్ లో నిర్వహించే ఆల్ ఇండియా స్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికైందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పి. శ్రీనివాసులు, ఆడపాల శివకుమార్, ఫిజికల్ డైరెక్టర్ పుల్లారావు తది తరులు పాల్గొన్నారు.



గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

నందలూరు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో 5వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ఆడపూరు గురు కుల పాఠశాల ప్రిన్సిపాల్ హైమావతి తెలి పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం 4వ తరగతి, 10వ తరగతి చదువు తున్న విద్యార్థులు తమ ఆధార్ కార్డుతో మార్చి 6 లోగా ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని, ఏప్రిల్ 6వ తేదీ ఉదయం 5వ తరగతి కి, అదేరోజు మధ్యాహ్నం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 8688573061 నంబరు లో సంప్రదించాలని కోరారు.

విద్వాన్ కొత్త నరసింహులు ఆకస్మిక మరణం

రాజంపేట, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : ఆధ్యాత్మిక ప్రవచన కర్త, విద్వాన్ కొత్త నరసింహులు శనివారం ఆకస్మికంగా మృతి చెందా రు. తీవ్ర అనారోగ్యానికి గురైన ఆయన మూడు రోజులుగా తిరు పతిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆకస్మికంగా మృతి చెందారు. హిందీ ఉపాధ్యాయుడైన ఆయన ప్రవచనకర్తగా రాజంపేట, కోడూరు, తదితర ప్రాంత ప్రజలకు సుపరిచితుడు. ధర్మప్రచార పరిషత్ ప్రోగ్రాం అధికారి గోపిబాబు, టీటీడీ దర్మాచా ర్యులు గంగనపల్లి వెంకటరమణ సంతాపం వ్యక్తం చేశారు.

సంపర్క్‌క్రాంతి స్టాపింగ్‌పై హర్షం

రాజంపేట, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి):ఢిల్లీకి వెళ్లే సంపర్క్ ఎక్స్‌ప్రెస్‌కు కేంద్ర ప్రభుత్వం స్టాపింగ్ ఇవ్వడంపై రాజంపేట పార్ల మెంట్ బీజేపీ అధ్యక్షుడు సాయి లోకేష్ ఆధ్వర్యంలో ప్రధాన నరేం ద్రమోదీ, కేంద్ర రైల్వే మంత్రి అశ్వినికుమార్ వైష్ణవ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి చిత్రపటాలను పాలతో అభిషేకించారు. ఈ సందర్భంగా సాయిలోకేష్ మాట్లా డుతూ తన విజ్ఞప్తి మేరకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు పురందే శ్వరి రైల్వే మంత్రి అశ్విని కుమార్‌వైష్ణవ్‌తో మాట్లాడి స్టాపింగ్ ఇప్పించారని ధన్యవాదాలు తెలిపారు. టీడీపీ , బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

18న స్వయం ఉపాధి ఇంటర్వ్యూలు

సుండుపల్లె, ఫిబ్రవరి15(ఆంధ్రజ్యోతి): చంద్రన్న స్వయం ఉపాధి స్కీమ్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 18 న సుండుపల్లె ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహి స్తు న్నట్లు ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలి పారు. బీసీ కార్పొరేషన్, ఈబీసీ, కాపులకు రాష్ట్ర ప్రభుత్వం అంది స్తున్న లోన్లకు సంబంధించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు ఈ ఇంటర్వ్యూలకు హాజరుకావాలని తెలిపారు. అప్లికేషన్ ఫారం, రేషన్‌కార్డు, కులధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డు, విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు తీసుకురావాలని కోరారు.

బీసీ సంక్షేమ శాఖ అధికారిని సస్పెండ్ చేయాలి



కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

రాయచోటి కలెక్టరేట్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): వసతి గృహానికి సంబంధించిన బియ్యం అమ్ముకున్న బీసీ వసతి గృహ అధికారి శ్రీనివాసులుతోపాటు, జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి సురేశ్‌ను సస్పెండ్ చేయాలని కోరుతూ శనివారం అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ ఎదుట పీడీఎస్‌యూ, ఏఐఎస్‌బీ, పీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకన్న, ఏఐఎస్‌బీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాలా జయవర్ధన్, పీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి కొమ్మల పాటిసుబ్బరాయుడు మాట్లాడుతూ. వసతి గృహానికి చెందిన బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలించడం నిజమే అని గాలివీడు తహసీల్దార్ తేల్చినా, నేటి వరకు చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. వసతి గృహ అధికారి శ్రీనివాసులు ప్రతిరోజు బోగస్ అటెండెన్స్ వేస్తూ హాజరు ఎక్కువ శాతం నమోదు చేస్తున్న అంశం వెలుగులోకి వచ్చిందన్నారు. ఇప్పటికైనా స్పందించి గాలివీడు వసతి గృహ అధికారి శ్రీనివాసులును, జిల్లా బీసీ సంక్షేమ అధికారి సురేశ్‌ను సస్పెండ్ చేయని పక్షంలో జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌బీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



22న సిద్దవటం మండల సర్వసభ్య సమావేశం

సిద్దవటం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : మండల అధ్యక్షురాలు జ్యోతి వెంకటమ్మ అధ్యక్ష తన ఫిబ్రవరి 22న మండల పరిషత్ సభా భవనంలో ఉదయం 10 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహి స్తున్నట్లు మండల విస్తరణాధికారి మెహ తాజ్ యాస్మిన్ శనివారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్ర జా ప్రతినిధులు, అధికారులు, జడ్పీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సభ్యు లు తప్పనిసరిగా హాజరై ప్రగతి నివేదికలు, ప్రజా సమస్యలు తెలియ జేయాలన్నారు.

ఘనంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ

సిద్దవటం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని లింగంపల్లె, కడపాయపల్లె గ్రామాల్లోని కోదండరామస్వామి ఆలయంలో శనివారం తెల్లవారుజామున మూడు గంటలకు దీక్షా హోమం, ప్రతిష్ఠాంగ హోమం, మహాగణపతి, సీతారామ లక్ష్మణ, హనుమంత్ సమేత కోదండరామస్వామి అమ్మవార్ల యంత్ర విగ్రహ ప్రతిష్ఠ, గజస్తంభ ప్రతిష్ఠ చేశారు. అనంతరం శాంతి పౌష్టిక హోమాలు, స్వామివారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

36 మద్యం సీసాలు స్వాధీనం

రాజంపేట టౌన్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : రాజంపేట మండల పరిధిలోని ఎన్టీఆర్ కాలనీలో అక్రమంగా మద్యం అమ్మకాలు సాగిస్తున్న గార్లపాటి వెంకటేశ్‌ను రాజంపేట పట్టణ ఎస్‌ఐ లక్ష్మీప్రసాద్‌రెడ్డి శనివారం అరెస్ట్ చేశారు. 36 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు నిర్వహించడం నేరమన్నారు.

కుష్ఠు బాధితులకు దుస్తుల పంపిణీ

రాజంపేట, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని లయన్స్‌క్లబ్ రీజనల్ ఛైర్మన్, గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎన్వీ రమణ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో రాజంపేట, కోడూరు నియోజకవర్గాలకు చెందిన వంద మందికి పైగా కుష్ఠువ్యాధి బాధితులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గీతాంజలి రమణను డాక్టర్లు, లయన్స్‌క్లబ్ సభ్యులు శాలువాలు, పూలమాలలు వేసి సత్కరించారు.

పేకాట శిబిరాలు నిర్వహించే కనంపల్లె సమీపంలోని ఓ ప్రాంతం



జూదం.. @పులివెందుల

- రోజు రూ.లక్షల్లో పందెం
- పేద మధ్య తరగతి వారిపై వల
- రెండంచెల భద్రతలో జూదం
- పల్లెల్లోనూ మాయదారి మట్కా
- వైసీపీ హయాం నుంచి కొనసాగింపు

ఇద్దరు ముఖ్యమంత్రులను అందించిన పులివెందుల జూదానికి అడ్డాగా మారిపోయింది. రెండంచెల భద్రతలో యథేచ్ఛగా సాగుతోంది. అటు పట్టణంలో, ఇటు గ్రామాల్లోనూ మాయదారి మట్కా, జూదం చొచ్చుకుని పోతున్నాయి. ముఖ్యంగా వైసీపీ హయాం నుంచీ పేకాట, మట్కాకు కేరాఫ్‌గా పులివెందుల మారిందనడంలో సందేహం లేదు. పులివెందుల ప్రాంత శివారులో జరుగుతున్న పేకాట స్థావరాలకు అనంతపురం జిల్లా నుంచి భారీ సంఖ్యలో వచ్చి జూదం ఆడి జేబులు ఖాళీ చేసుకుని వెళుతున్నారు. పేకాట, మట్కా నిర్వహిస్తున్న వారు లక్షలు వెనకేసుకుంటున్నారు.

పులివెందుల టౌన్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): పులివెందులలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట పడడంలేదు. వైసీపీ పాలనలో పేకాట, మట్కా, జూదం మూడు పువ్వులు ఆరుకాయలుగా నడిచాయి. ముఖ్యంగా పులివెందులలో వెలమవారిపల్లె, వెంకటాపురం, ఎర్రిపల్లె, కనంపల్లె, తాటివనం, నల్లపురెడ్డిపల్లె పొలాల్లో పేకాట కేంద్రాలు వెలుస్తున్నాయి. వైసీపీ, టీడీపీకి చెందిన కొందరు చోటా నేతలు పోటాపోటీగా పేకాట స్థావరాలు సాగిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పక్క జిల్లాల నుంచి వచ్చి పేకాట ఆడేవారికి ఇక్కడే కొందరు నగదు అప్పుగా ఇచ్చి అక్కడే అధిక వడ్డీలు వసూలు చేసుకుంటున్నారు. సరిహద్దు గ్రామాలైన కనంపల్లె, ఎర్రగుడి గ్రామాల్లో ఎత్తైన కొండలు, తోటలు ఉన్నాయి. వీటిని పేకాటరాయుళ్లు తమ స్థావరాలుగా మార్చుకున్నారు. రోజుకొక స్థావరంలో పేకాట శిబిరాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. దీని కోసం ప్రైవేటు వ్యక్తులతో రెండంచెల భద్రత ఏర్పాటు చేసుకున్నట్లు తెలిసింది. పేకాట శిబిరానికి వచ్చేవారి వాహనాలను రెండు కి.మీ దూరంలోనే వీరు నిలిపేస్తారు. అక్కడి నుంచి తమ వాహనాల్లో మాత్రమే పేకాటరాయుళ్లను శిబిరానికి తీసుకెళ్తారు. అనంతపురం, తాడిపత్రి, ముదిగుబ్బ, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు నుంచి అధికంగా పేకాటరాయుళ్లు వస్తున్నట్లు సమాచారం. ఈ శిబిరాల విషయం పులివెందుల పోలీసులకు తెలిసినా దాడులు చేయడం లేదన్న విమర్శలున్నాయి. దాడులు చేసినా కొండంత దొరికితే గోరంత చూపుతున్నారు.

యథేచ్ఛగా మట్కా..

నల్లపురెడ్డిపల్లె, ఎర్రిపల్లె, నగిరిగుట్ట, కనుంపల్లె, అచ్చివెల్లి, ఎర్రిపల్లె, చిన్నరంగాపురం గ్రామాల్లో మట్కా ఎక్కువగా నడుస్తోంది. చిన్నపాటి బుకింగ్‌ల మొదలు వెయ్యి రూపాయల నుంచి పది వేల రూపాయల వరకు వసూలు చేస్తుంటారు. అలా సేకరించిన మొత్తాన్ని కీలక వ్యక్తికి అప్పగిస్తారు. అర్ధరాత్రి ఫలితాలు వస్తాయి. ఎవరికైనా డబ్బు వస్తే ఆ ప్రాంతంలోని బీటర్ల ద్వారా డబ్బు పంపిణీ చేస్తారు. ఎక్కువ మొత్తంలో అయితే రెండురోజుల సమయం పడుతుంది. పోలీసులు ఎక్కువగా చిన్నపాటి బీటర్లనే అరెస్టు చేస్తుంటారు. ప్రస్తుతం పులివెందుల నుంచి గుత్తి, గుంతకల్లు వరకు బీటర్లు వాహనాల్లో ప్రయాణం సాగిస్తూ సెల్‌ఫోన్ ద్వారా మట్కా నిర్వహిస్తున్నట్లు సమాచారం. పేద, మధ్యతరగతి వారే లక్ష్యంగా ఇక్కడ మట్కా సాగుతోంది. దీని ఉచ్చులో చిక్కుకుని కష్టార్జితాన్ని పోగొట్టుకుంటున్నారు. దీంతో కుటుంబాలు గుల్ల అవుతున్నాయి. తొలుత టీస్టాల్, బస్టాండు, హోటళ్ల వద్ద జరిగేది ఇప్పుడు అన్ని ప్రాంతాలకు విస్తరించింది.

టోకెన్ తీసుకుంటేనే ఎంట్రీ

అక్రమ సంపాదనకు అలవాటుపడ్డ కొందరు రహస్య ప్రాంతాల్లో స్థావరాలు ఏర్పాటు చేసుకుని జూదం ఆడిస్తున్నారు. పేకాట శిబిరాలకు ఇతర జిల్లాలకు చెందిన కొందరు వస్తున్నట్లు సమాచారం. పోలీసులు దాడి చేస్తే వారికి నగదు పట్టుబడకుండా నిర్వాహకులు పక్కాగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. దీని కోసం టోకెన్ల ద్వారా లావాదేవీలు నిర్వహిస్తున్నారు. పేకాటకు వచ్చేవారు రూ.2వేలు చెల్లించి ఎంట్రీ టోకెన్ తీసుకోవాలి. తరువాత రూ.5వేల నుంచి లక్ష విలువైన టోకన్లు తీసుకోవాలి. ఆట గెలిచిన వ్యక్తులు చివరలో సెక్యూరిటీకి ఆ టోకను ఇస్తే అందుకు తగ్గ నగదు వారికి అందించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. ఎవరి వద్ద అయినా డబ్బు లేకపోతే వారితో ప్రామిసరి నోట్లపై సంతకాలు పెట్టించుకుని నిర్వాహకులే అధిక వడ్డీకి డబ్బు ఇస్తున్నట్లు సమాచారం. రోజూ 20 నుంచి 40 మంది వరకు పేకాట శిబిరాలకు వస్తున్నట్లు తెలిసింది. వీరికి మధ్యాహ్న భోజనం బిర్యానీ, సాయంత్రం టీ, బిస్కట్ సమోసా కూడా నిర్వాహకులు అందిస్తున్నారు. పులివెందుల పోలీసులకు అనుమానం రాకుండా పేకాటరాయుళ్లు రోజుకొక వాహనంలో వస్తున్నట్లు తెలిసింది.

కఠిన చర్యలు తీసుకుంటాం



మట్కా నిర్వహణపై కఠినంగా వ్యవహరిస్తాం. మట్కా, ఇతర జూద కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. గతంలో మట్కా నిర్వహించిన ప్రాంతాలపై దాడులు చేసి అరెస్టులు చేశాం. ఇంకా మట్కా సెల్‌ఫోన్ల ద్వారా నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు చర్యలు తీసుకుంటున్నాం. ఎక్కడైనా మట్కా, జూదం నిర్వహిస్తున్నట్లు సమాచారం ఇస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం.

- అర్బన్ సీఐ, నరసింహులు, పులివెందుల

యుద్ధ ప్రాతిపదికన హంద్రీ-నీవా లైనింగ్ పనులు

- పీటీఎం, బి.కొత్తకోట మండలాల్లో కాలువ లైనింగ్ పనులకు శ్రీకారం
- రూ.90 కోట్లతో పనులు ... జూన్, జూలైకల్లా కాలువల్లో నీరు పారించాలని...



పీటీఎం సమీపంలో యుద్ధప్రాతిపదికన జరుగుతున్న హంద్రీ-నీవా కాలువ లైనింగ్ పనులు

పెద్దతిప్పసముద్రం ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : గత వైసీపీ పాలనలో నిర్లక్ష్యానికి గురైన హంద్రీ-నీవా కాలువ పనులు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వేగంగా యుద్ధప్రాతిపదికన ముందుకు సాగుతున్నాయి. గత ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెండింగ్‌లో ఉన్న హంద్రీ-నీవా కాలువ పనులు పూర్తి చేసి కరువు ప్రాంతాలైన రాయలసీమ జిల్లాలకు సాగునీరు అందిస్తానని హామీ ఇచ్చారు. ఆ మేరకు ఉమ్మడి అనంతపురం జిల్లాలో హంద్రీ-నీవా ప్రధాన కాలువ లైనింగ్ పనులకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగానే హంద్రీ-నీవా పుంగనూరు బ్రాంచి కెనాల్‌కు రూ. 473 కోట్లతో లైనింగ్ పనులకు నాగార్జున కన్‌స్ట్రక్షన్ (ఎన్.సి.సి) వారు శ్రీకారం చుట్టారు దీంతో లైనింగ్ పనులు మండలంలోని పెద్దతిప్పసముద్రం, బి.కొత్తకోట మండలాల్లో యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి. అనంత జిల్లా సరిహద్దు అయిన గుడ్డంపల్లె నుంచి పెద్దతిప్పసముద్రం మండలంలోని కొత్తపల్లె సమీపంలో గల పంప్ హౌస్ నుంచి బి.కొత్తకోట మండలంలోని గట్టు సమీపంలోని తరిగోడు వద్ద గల పంప్ హౌస్ వరకు రూ. 90 కోట్ల వ్యయంతో పనులు జరుగుతున్నాయి. పెద్దతిప్పసముద్రం మండలంలోని సొన్నువారిపల్లె క్రాస్, బి.కొత్తకోట మండలం శెట్టిపల్లె వద్ద, బీసీ కాలనీ సమీపంలోని కానుగులకుంట , బి.కొత్తకోట మదనపల్లె ప్రధాన రహదారి, అక్కడి నుంచి గట్టు సమీపంలోని తరిగోడు వద్ద గల ఎత్తిపోతల వరకు ఈ లైనింగ్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. గుత్తేదారులు ఈ లైనింగ్ పనులను మే నెలాఖారుకు పూర్తి చేసి జూన్ లేదా జూలై నెలాఖరులోగా హంద్రీ-నీవా కాలువల ద్వారా నీటిని విడుదల చేసేందుకు కూటమి ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు హంద్రీ-నీవా కాలువ ఎస్ఈ రాజగోపాల్ తెలిపారు.

సోలార్ రూఫ్‌టాప్‌లకు

రూ.5.72 లక్షల విరాళం

- అర్చన విద్యాసంస్థల దాతృత్వం అభినందనీయం
- కలెక్టర్ చామకూరి శ్రీధర్



కలెక్టర్‌కు చెక్కు అందజేస్తున్న మదన్‌మోహన్‌రెడ్డి

రాయచోటి (కలెక్టరేట్), ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): నిరుపేదల ఇంటి గృహాలపై సూర్యఘర్ పథకం కింద విద్యుత్ సౌకర్యం కల్పించడానికి సామాజిక బాధ్యత కింద సోలార్ రూఫ్ టాప్ ప్యానెళ్ల ఏర్పాటు నిమిత్తం అర్చన విద్యాసంస్థల యాజమాన్యం ముందుకు రావడం అభినందనీయమని కలెక్టర్ చామకూరి శ్రీధర్ తెలిపారు. శనివారం కలెక్టర్ ఛాంబర్‌లో రాయచోటి అర్చన విద్యాసంస్థల కరస్పాండెంట్ మదన్‌మోహన్‌రెడ్డి రూ.5,72,512 విలువ గల చెక్కును కలెక్టర్‌కు అందజేశారు. ఈనెల 1వతేదీ సంబేపల్లెలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటించిన నేపథ్యంలో నలుగురు పేదల ఇళ్లపై ఏర్పాటు చేసిన 2 కిలోవాట్ సామర్థ్యం గల సోలార్ రూఫ్ టాప్ ప్యానెళ్లను ముఖ్యమంత్రి ప్రారంభించారు. సామాజిక బాధ్యత కింద ఆ సోలార్ రూఫ్‌టాప్ ప్యానెళ్ల ఖర్చును భరించేందుకు అదేరోజు అర్చన విద్యాసంస్థల కరస్పాండెంట్ ముందుకు వచ్చారు. ఈ మేరకు శనివారం అందుకు సంబంధించిన చెక్కును కలెక్టర్‌కు అందజేశారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన అర్చన విద్యాసంస్థల కరస్పాండెంట్‌ను కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో అర్చన విద్యాసంస్థల ప్రతినిధి భరత్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలో ఘరానా మోసం..

- ఖాతాదారుల బంగారాన్ని తారుమారు చేసి డబ్బు తీసుకున్న సిబ్బంది
- రుణం చెల్లించినా బంగారం ఇవ్వడానికి మీనమేషాలు
- కార్యాలయానికి తాళం వేసిన బాధిత కస్టమర్లు
- పోలీసుల జోక్యంతో తాత్కాలిక బ్రేక్



ప్రైవేట్ ఫైనాన్స్ కార్యాలయానికి తాళాలు వేసిన బాధితులు



కార్యాలయం లోపల తనిఖీలు చేస్తున్న సంస్థ ప్రతినిధులు

బి.కొత్తకోట, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): క్షణాల్లో గోల్డ్ లోన్ పొందండి...గ్రాము బంగారానికి అధిక శాతం నగదు తీసుకోండి.. అని ఊదరగొట్టే ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలలో బంగారు రుణాలు తీసుకోవచ్చా? అక్కడ మన నగలు భద్రమేనా? అంటే భద్రం కాదనే అనాల్సివ స్తోంది. తాజాగా బి.కొత్తకోటలో ఇలాంటి ఫైనాన్స్‌సంస్థ సిబ్బంది చేసిన నిర్వాకం ఆ సంస్థకు మచ్చ తెచ్చింది. బి.కొత్తకోట పట్టణంలోని రంగసముద్రం రోడ్డులో నున్న ఓ ప్రైవేటు ఫైనాన్స్ సంస్థ ఘరానా మోసం వెలుగుచూసింది. ఈ ఫైనాన్స్‌లో ఏదో గూడుపుఠాణి జరుగుతున్నట్లు నాలుగైదు రోజులుగా లీకులు వచ్చినప్పటికీ, అలాంటిదేమీ లేదని బంగారు రుణాలలో ఎటువంటి పొరబాటు లేదని సిబ్బంది బుకాయిస్తూ వచ్చారు. ఆ ఫైనాన్స్‌లో బంగారు కుదువపెట్టి రుణాలు తీసుకున్న వారిలో అనుమానాలు, అభద్రతాభావం ఎక్కువ అవడంతో శనివారం పలువురు కస్టమర్లు అక్కడికి చేరుకొని తమ బంగారునగలపై ఆరా తీశారు. రుణం తీసుకున్న సొమ్ము తిరిగి చెల్లించినప్పటికీ నగలు ఇవ్వడానికి ఫైనాన్స్ సిబ్బంది కథలు చెపుతుండటంతో వారి అనుమానాలు మరింత బలపడ్డాయి. దీంతో వారు సిబ్బందితో గొడవకు దిగారు. తమ బంగారునగలు ఇప్పుడే ఇవ్వాలని నిలదీశారు. ఇచ్చే పరిస్థితి లేకపోవడంతో సిబ్బందితో తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది. సహనం కోల్పోయిన కొందరు కస్టమర్లు ఫైనాన్స్ కార్యాలయ గేట్లు మూసి తాళాలు వేశారు. సిబ్బంది బయటకు రాకుండా అడ్డుకున్నారు. ఈ బ్రాంచిలో జరిగినట్టు భావిస్తున్న అక్రమాలపై ఆ సంస్థ ఆడిట్ బృందం నాలుగురోజులుగా విచారణ చేపట్టినా వ్యవహారం ఇంకా కొలిక్కి రాలేదు. ఈ బ్రాంచిలో పనిచేస్తున్న మేనేజర్ తో పాటు మరోఇద్దరు సిబ్బంది కుమ్మక్కై కస్టమర్లు బంగారునగల పై తీసుకున్న రుణమొత్తాన్ని చెల్లించినా దానిని వారి గోల్డ్‌లోన్‌కు జమచేయకుండా, మ్యాన్యువల్ రసీదులిచ్చి ఆ నగదును తమ సొంత అవసరాలకు వా డుకున్నారని, నగలపై కస్టమర్ తీసుకున్న మొత్తానికి అదనంగా మరికొంత వారు తీసుకోవటం, కొన్ని నగ లు లేకుండా చేయడం లాంటి అక్రమాలకు పాల్పడినట్లు విచారణలో తేలినట్లు సమాచారం. ఇలాంటి అక్రమాలతో రూ.50లక్షల దాకా పక్కదారి పట్టినట్లు తెలుస్తోంది. ఫైనాన్స్ బ్రాంచి కార్యాలయానికి తాళాలు వేసినట్లు సమాచారం రావడంతో సీఐ జీవన్‌గంగానాథ్‌బాబు తమసిబ్బందిని పంపి బాధితులతో మాట్లాడించారు. రెండు మూడు రోజులులలో నిందితులుగా భావిస్తున్న వారిని రప్పించి, ఖాతాదారులకు న్యాయం చేస్తామని ఫైనాన్స్ సిబ్బంది హామీ ఇవ్వడంతో బాధితులు తాత్కాలికంగా శాంతించారు.

మా నగలపై అధికంగా తీసుకున్నారు..



మా చెల్లెలు పేరున ఒక నెక్లెస్ పెట్టి రూ.1,60,000 అప్పు తీసుకున్నాం. దాని మీద ఈ బి.కొత్తకోట బ్రాంచి వాళ్లు మాకు తెలీకుండా రూ.15,000 అదనంగా తీసుకున్నారు. అది కూడా కలిపి మేమే కట్టేస్తాం. మా నక్లీస్ మాకివ్వండి అంటుంటే ఇవ్వడం లేదు. ఎవరో ఇమ్రాన్ రావాలంట. అంతవరకు ఇచ్చేది కుదరదు అంటున్నారు. అది ఉందో అమ్మేశారో తెలియడం లేదు.

- చలపతి, బి.కొత్తకోట.

మా సొమ్ము ఇవ్వనందుకు తాళాలు వేశాం...



ఈ ఫైనాన్స్ బ్యాంకులో సొమ్ములు పెట్టి రూ.1,00,000 అప్పు తీసుకున్నాం. రూ.78,000 కట్టేసినాము. ఇంకా రూ.22వేలు కట్టాలి. వడ్డీతో కలిపి కట్టేస్తాము మా సొమ్ములు ఇవ్వండి అని వారం నుంచి తిరుగుతున్నాను. ఇప్పుడే ఇచ్చేకి కుదరదు అంటున్నారు. మేము ఎవరిని అడిగేది. గట్టిగా అడిగితే బయటికి పొమ్మంటున్నారు. మాకు న్యాయం చేయాలి.

- నారాయణ, బాధితుడు

రేషన్ బియ్యం స్వాధీనం



ఎన్‌ఫోర్స్‌మెంట్‌శాఖ స్వాధీనం చేసుకున్న బియ్యం

సిద్దవటం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : అక్రమంగా నిలువ చేసిన రేషన్ బియ్యాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది స్వాధీనం చేసుకున్నట్లు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి బాల గంగాధర్ రెడ్డి తెలిపారు. మూలపల్లె గ్రామం బత్తల చిన్నక్కకు చెందిన మామిడితోటలోని ఓ గదిలో రేషన్ బియ్యం నిల్వ చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ అడిషనల్ ఎస్పీ జి.శ్రీనివాసరావుకు సమాచారం అందడంతో శుక్రవారం దాడులు నిర్వహించి 483 బస్తాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. పంచనామా నిర్వహించిన అనంతరం శనివారం ఒంటిమిట్ట పౌరసరఫరాల గోదాముకు తరలించామని తెలిపారు. జంగాలపల్లె గ్రామ పంచాయతీ కమ్మపాళెం గ్రామానికి చెందిన రాజు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామని, పట్టుబడ్డ రేషన్ బియ్యం విలువ రూ. 8,76,160 ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దారు సౌజన్య వీఆర్వో గౌస్ తదితరులు పాల్గొన్నారు.


కోడి పందెం కేంద్రంపై దాడులు

సిద్దవటం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వంతాటిపల్లె గ్రామ సమీపంలోని ముళ్లపొదల్లో కోళ్ల పందేలు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో శనివారం దాడులు నిర్వహించినట్లు ఒంటిమిట్ట సీఐ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆరుగురిని అదుపులోకి తీసుకుని, 2960 రూపాయలు , ఒక కోడి, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి ఎస్ఐ శివప్రసాద్, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

డెకరేషన్ చామంతి పూల తోటలు

లాభదాయకమే..

కరువు గడ్డపై ఆదాయపు పంట



కలిచెర్ల సమీపంలో డెకరేషన్ చామంతి పూల తోట

పెద్దమండ్యం,ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి) రాయలసీమ జిల్లాలలో డెకరేషన్ చామంతి పూల తోటల సాగు లాభదాయకంగా మారింది. గతంలో ఉత్తర భారతదేశంతో పాటు నగర ప్రాంతాలలో డెకరేషన్ పూల తోటలు సాగులో ఉండేవి. కానీ మూడు నెలల క్రితం సెట్‌ఎల్లో రకం చామంతీ పూల తోటను మన ప్రాంతంలో కూడా సాగు చేయడం విశేషం. ఈ పంట సాగుకు మొగ్గు చూపిన రైతన్నలు లాభాలు గడియిస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. పెద్దమండ్యం మండలం కలిచెర్లకు చెందిన రైతు షేక్ అజంతుల్లా కుమారుడు అబ్దుల్లా అగ్రికల్చరల్ ఉద్యోగం వదిలి వ్యవసాయం వైపు మొగ్గు చూపాడు. తనకు ఉన్న 6 ఎకరాలలో డెకరేషన్ చామంతీ పూల తోట సాగుకు శ్రీకారం చుట్టాడు. ఒక ఎకరం డెకరేషన్ చామంతి పూలమొక్కల సాగుకు రూ.3లక్షల పెట్టుబడితో 10 వేల మొక్కలు నాటారు. ఈ పూల తోట మొక్కలు ఎదుగుదల, పంట మంచి దిగుబడి కోసం ప్రారంభ దశలో 30 రోజులు సస్యరక్షణ పద్ధతులు అవలంబించారు. దీంతో పూలతోట పెరుగుదల, నాణ్యమైన పూలు మంచి దిగుబడులు సాధించినట్లు తెలిపారు. దేశంలోని కలకత్తా సిటీ నుంచి ఈ చామంతీ పూల మొక్కలు దిగుమతి చేసుకున్నారు. సాగులో మెలికలు అవలంబిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చన్నారు. వాటి మార్కెట్ చెన్నై , బెంగుళూరు, ముంబై, ఢిల్లీ నగరాల్లో ఈ పూలకు డిమాండ్ ఉంది. చామంతీ పూల తోటలు సాగుకు తోటి రైతులకు సలహాలను అందిస్తూ అబ్దుల్లా ఆదర్శంగా నిలిచారు.



డెకరేషన్ చామంతి పూలకు నగర ప్రాంతాల్లో డిమాండ్



సెట్‌ఎల్లో రకం డెకరేషన్ పూలకు చెన్నై, ఢిల్లీ, కలకత్తా వంటి నగర ప్రాంతంలో మంచి డిమాండ్ ఉంది. ఈ చామంతీ పూలు నాణ్యత బట్టి మార్కెట్ కిలో ధర రూ. 100 నుంచి రూ 150 పలుకుతోందన్నారు. ప్రస్తుతం పెళ్లిలకు, మహాశివ రాత్రి ఉత్సవాలకు నగర ప్రాంతంలో ఎక్కువ ఆసక్తి కనబరుస్తారు. . ఈ రకం చామంతీ పూలు తోటలు సాగు చేసుకోవడానికి మన రైతులు దృష్టి సారిస్తే లాభాలు పొందవచ్చును. త్వరలో చామంతీ పూలు కోతలు ప్రారంభిస్తాం.

-షేక్ అబ్దుల్లా, రైతు, కలిచెర్ల, పెద్దమండ్యం మండలం

'చిన్నపోతుల' నీటినిల్వ కల



ప్రాజెక్టులో నిలిచివున్న కొద్దిపాటినీరు

వృథాగా పోతున్న 200 క్యూసెక్కుల వర్షం నీరు

ప్రాజెక్టు తయారైతే 200 క్యూసెక్కుల నీరు నిల్వ

ప్రస్తుతం 50 ఎకరాలకే అందుతున్న నీరు

కూలిన కుడి, ఎడమ కాల్వలు

అధ్వానంగా కల్వర్టులు

ప్రాజెక్టుకు మోక్షం వచ్చేనా?

లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కరువు సీమలో నీటిని నిల్వ చేసి సుమారు 1000 ఎకరాల ఆయకట్టు భూములకు నీరందించే లక్ష్యంతో 8 గ్రామాల నడుమ 1990లో అప్పటి టీడీపీ ప్రభుత్వం చిన్నపోతుల పల్లె వద్ద 'చిన్నపోతుల' ప్రాజెక్టు నిర్మించారు. కాగా ఈ ప్రాజెక్టుకు శేషాచలం అడవుల నుంచి వృథాగా పోతున్న వర్షం నీరు సుమారు 200 క్యూసెక్కులు వచ్చి చేరుతుంది. అంతేకాకుండా మరో 200 క్యూసెక్కులు నీటిని నిల్వ ఉంచుకునే అవకాశం ఉంది. అయితే కుడి, ఎడమ కాల్వలు తెగిపోవడం, కల్వర్టులు కొట్టుకుపోవడంతో శేషాచల అడవుల నుంచి వచ్చిన వర్షంనీరు వృథాగా పోతోంది. దాదాపు 20 ...



శిథిలావస్థలో ప్రాజెక్టు తూము

శిథిలావస్థకు చేరుకున్న ప్రాజెక్టుతో శేషాచల అడవుల నుం చి వచ్చే 200 క్యూసెక్కుల వర్షపు నీరు వృథా గా పోతోంది. దీంతో పచ్చని పంటలతో అలరా రుతున్న చిన్నపోతులపల్లె, బిఎర్రగుడి, చంచర్ల పల్లె, మామిడిగారిపల్లె, పాళెంగొల్లపల్లె, బుర్జు పల్లె, నల్లగుట్టపల్లె, దప్పేలపల్లె, గ్రామాల పొలాలు బీడుబారిపోయాయి. నీటి నిల్వ చేసి కరువు గ్రామాలను సస్యశ్యామలం చేద్దామను కున్న లక్ష్యం నీరుగారింది. ఫలితంగా నీటి నిల్వ కలగానే మిగిలింది. వివరాల్లోకెళితే...

లక్కిరెడ్డిపల్లె మండలంలో వర్షం వస్తే పంటలు పండాలి, లేదంటే కరువే. చిన్నపోతుల పల్లె, నడింపల్లె, ఎగువపల్లె గ్రామాల నడుమ ఓ పెద్ద ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. దీంతో రైతుల నుంచి 200 ఎకరాల భూమిని, 200 ఎకరాల ప్రభుత్వ భూమిని తీసుకుని ప్రాజెక్టు ఏర్పాటు చేశారు. ఇక్కడికి సమీపంలోని శేషాచల అడవుల్లో కురిసిన వర్షం నీటిని ఒడిసి పట్టుకుని ప్రాజెక్టులో నిల్వ చేయాలన్నదే అప్పటి టీడీపీ ప్రభుత్వం లక్ష్యం. దీంతో చిన్నపోతులపల్లె, బిఎర్రగుడి, చంచర్లపల్లె, మామిడిగారిపల్లె, పాళెంగొల్లపల్లె, బుర్జుపల్లె, నల్లగుట్టపల్లె, దప్పేలపల్లె, గ్రామాలు పచ్చని పంటలతో కళకళలాడతాయి. అంతేకాకుండా ఈ ప్రాజెక్టు నిండితే రామరాజువంక ద్వారా దిన్నెపాడు, పర్వతరెడ్డిగారి పల్లె, బెస్తపల్లె, రామాపురం మండలంలోని కల్పనాయుని చెరువులకు నీరుందుతుంది. కుడికాల్వ ద్వారా చిన్నపోతులపల్లె, పాళెంగొల్లపల్లె, బి.ఎర్రగుడి, కోనంపేట వరకు, ఎడమ కాల్వ ద్వారా మామిడి గారిపల్లె, బుర్జుపల్లె, హరిజన వాడ, చంచర్ల పల్లె నల్లగుట్టపల్లె గ్రామాల వరకు నీరు పారు తుంది. ఫలితంగా కుడి, ఎడమ కాల్వల ద్వారా సుమారు వెయ్యి ఎకరాల్లో పంటలు సాగవుతాయి. లక్కిరెడ్డి పల్లె మండలానికి వెన్నెముక లాంటి చిన్నపోతుల ప్రాజెక్టు శిథిలావస్థకు చేరుకుంది. దీంతో శేషాచల అడవుల్లో కురిసిన వర్షం నీరు ఈ ప్రాజెక్టు చేరుకుని పారుతుండడంతో నీటి ఒరవడికి కుడి, ఎడ మ కాల్వలు తెగిపోయాయి. కల్వర్టులు కొట్టుకు పోయాయి. దీంతో వర్షం నీరు వృథాగాపోతోంది. ఈ ప్రాజెక్టు నీరు రామరాజు వంకకు వదిలితే దిన్నెపాడు పెద్దచెరువుకు వెళుతుంది. వర్షాకాలంలో ఈ ప్రాంతంలో వరి, వేరు శనగ పంటలు సాగు చేస్తారు. ప్రభుత్వాలు మారినప్పడల్లా ఈ ప్రాజెక్టు ఆయకట్టు రైతులు అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితంలేదని ఆయకట్టుదారులు, మలినాయుడు, వెంకటరమణ, మల్లికార్జున, రామాంజనేయులు, బాగ్యమ్మ వాపోతున్నారు. ఈ ప్రాజెక్టుకు భూములు కోల్పోయిన రైతులకు ఇంతవరకూ పరిహారం కూడా ఇవ్వలేదని మల్లికార్జున నాయుడు, శివమలినాయుడు, దేరంగుల వెంకటరమణ వివరించారు. వర్షాలు బాగా కురిసి ప్రాజెక్టుకు నీరు చేరుకున్నా నీరంతా వృథాగా పోయి రామా రాజువంక ద్వారా రామాపురం మండలం గంగనేరులో చేరుతుందని రైతులు తెలిపారు. చిన్నపోతుల ప్రాజెక్టుకు చక్రాయపేట మండలంలోని కాలేటి వాగు నుంచి 400 క్యూసెక్కుల నీటిని చంచర్లపల్లె వద్ద నున్న మొలకల చెరువు నుంచి పైపులైను ద్వారా చిన్నపోతుల ప్రాజెక్టుకు అందిస్తామని వైసీపీ ప్రభుత్వం 2022లో ప్రణాళికలు తయారు చేసినా అవి నీటిమీద రాతలయ్యాయి. ఉన్న నీటినే నిలబెట్టుకోలేక పోతుంటే కాలేటివాగు నీటిని ఎలా నిలుపుతారని రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రాజెక్టు నిండితే 200 క్యూసెక్కుల నీరు ఉంటుంది. కూటమి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుని చిన్నపోతుల ప్రాజెక్టుకు మరమతులు చేస్తే మండలంలో అర్ధం గ్రామాలు సస్యశ్యామలమైతాయని ఆయకట్టు రైతులు అధికారులను కోరుతున్నారు.



తెగిపోయిన కల్వర్టు





మరమ్మతులకు నోచుకోని కుడికాల్వ

ప్రాజెక్టు పూర్తి చేస్తే వలస పోము



1990లో అప్పటి టీడీపీ ప్రభుత్వం చిన్నపోతుల ప్రాజెక్టును ఏర్పాటు చేసింది. ప్రస్తుతం ప్రాజెక్టు శిథిలావస్థకు చేరుకుంది. నీరుంతా వృథాగా పోతున్నాయి. ఎవరూ పట్టించుకోవడం లేదు. వెయ్యి ఎకరాల సాగునీరు వచ్చినా వచ్చినట్టే పోతోంది. కేవలం 50 ఎకరాలకు మాత్రమే నీరు అందుతున్నాయి

- వేణుగోపాల్, చిన్నపోతుల ప్రాజెక్టు చైర్మన్ చిన్నపోతులపల్లె

కలెక్టర్లు ఎందరు వచ్చినా...



2006 నుంచి ఎందరో కలెక్టర్లు వచ్చి చూస్తున్నారే తప్ప పనులు చేసిన పాపాన పోలేదు. ప్రాజెక్టు కోసం ఐదెకరాలు తీసుకున్నారు. ఇంత వరకూ పరిహారం ఇవ్వలేదు. ఎంతోమంది అధికారులు వచ్చి ఎస్టిమేషన్ వేస్తున్నారేతప్ప పనులు జరగడం లేదు కూటమి ప్రభుత్వంలోనైనా ప్రాజెక్టు పనులు చేస్తే పిడికెడు అన్నం తింటాం

- మలినాయుడు,రైతు

ఏపీవీసీ చైర్మన్‌కు వినతి పత్రం



వెటర్నరీ కౌన్సిల్ అధికారులకు వినతి పత్రం అందిస్తున్న పశువైద్య కళాశాల విద్యార్థులు

ప్రొద్దుటూరు రూరల్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): పశువైద్య కళాశాల విద్యార్థులకు ఉపకార వేతనాలు పెంచాలన్న డిమాండ్‌తో విద్యార్థులు విజయవాడలోని ఏపీ వెటర్నరీ కౌన్సిల్ చైర్మన్ లక్ష్మయ్య, రిజిస్ట్రార్ ఈశ్వరరావును కలిసి తమ డిమాండ్లను తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రొద్దుటూరు, తిరుపతి, గడివిడి, గన్నవరంలోని పశువైద్య కళాశాలల నుంచి సుమారు 20 మంది విద్యార్థులు శనివారం విజయవాడలోని పశుసంవర్ధకశాఖ కార్యాలయంలో వెటర్నరీ కౌన్సిల్ అధికారులతో సంప్రదించారు. విద్యార్థులకు అందిస్తున్న స్టైఫండ్ విషయంపై చర్చిస్తూ వారి సమస్యలను ఏకరువు పెట్టారు. తమ సమస్యపై ప్రభుత్వం స్పందించి జీఓ విడుదల చేసే వరకు సమ్మెను కొనసాగిస్తామన్నారు. విజయవాడకు వెళ్లిన విద్యార్థుల్లో శివతరుణ్, మహబూబ్‌బాష, సంజన్, హరికిరణ్, సుధాకర్, తదితరులు ఉన్నారు. మిగిలిన విద్యార్థులు స్థానికంగానే కళాశాల ఆవరణలో 14వ రోజు నిరసన చేపట్టి రిలే సమ్మెను కొనసాగించారు.

విద్యుత్తు షాక్‌తో రైతు తిమ్మయ్య మృతి



మైలవరం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): మిరప పంటకు నీరు పెట్టేందుకు పొలంలో మోటరు ఆన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్తు షాక్‌తో రైతు దాసన్నగారి తిమ్మయ్య (36) అక్కడికక్కడే మృతిచెందినట్లు మైలవరం ఎస్‌ఐ శ్యాంసుందర్‌రెడ్డి తెలిపారు. పోలీసుల వివరాల్లోకెళితే... తొర్రివేముల వాసి తిమ్మయ్య శనివారం సాగు చేసిన మిరప పంటకు నీరు పెట్టేందుకు పొలానికి వెళ్లాడు. కాగా నీరు పారగట్టేందుకు మోటర్ ఆన్ చేయాలని స్టార్టర్‌ను ఆన్ చేస్తుండగా విద్యుత్తు షాక్‌కు గురై మృతిచెందాడు. అనంతరం పోలీసులకు సమాచారం అందడంతో సంఘటన స్థలానికి చేరుకుని జరిగిన ఘటనపై ఆరా తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జమ్మలమడుగు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడు తిమ్మయ్యకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

483 బస్తాల రేషన్ బియ్యం సీజ్ - వ్యక్తి అరెస్టు



రేషన్ బియ్యం సీజ్ చేసిన విజిలెన్స్ అధికారులు

కడప క్రైం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కడప రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసరు జి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు విజిలెన్స్ అధికారులు జరిపిన దాడుల్లో విక్రయానికి నిల్వ ఉంచుకున్న 483 బస్తాలు బియ్యంను సీజ్ చేసి వ్యక్తిని అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు. అందిన వివరాల మేరకు కడప సీఎస్‌డీటీలతో కలిసి శనివారం సిద్దవటం మండలం మూలపల్లిలోని బత్తుల పుల్లమ్మ మ్యాంగో ఫీల్డ్ వద్ద రేకులషెడ్డులో కమ్మపాలెం వాసి మినుకు నాగరాజు పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచాడు. రవాణా చేసేందుకు సిద్ధంగా ఉంచిన 483 బస్తాలు (19060 కేజీలు) బియ్యం బస్తాలు తనిఖీలో బయటపడ్డాయి. వీటి విలువ రూ.8,76,760 ఉంటుందన్నారు. రేషన్ బియ్యం స్వాధీనం చేసుకుని నాగరాజును పోలీసులకు అప్పగించగా అతనిపై 6(ఎ) కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

గంజాయి స్వాధీనం - వ్యక్తి అరెస్టు

పోరుమామిళ్ల, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న కె.రమణయ్యను అరెస్టు చేసి అతని నుంచి రూ.10వేలు విలువైన 1081 గ్రాములు బరువు గల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ శ్రీనివాసులు, ఎస్‌ఐ కొండారెడ్డి తెలిపారు. శనివారం స్థానిక పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరులతో వారు మాట్లాడుతూ పంచాయతీ చిదానందనగర్‌కు చెందిన రమణయ్యను అరెస్టు చేసి అతని వద్ద నుంచి గజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు.

విషపు గుళికలు తిని వ్యక్తి మృతి

ఖాజీపేట, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): బుడ్డాయపల్లె వాసి యన్నం రాజశేఖర్ (39) విషపు గుళికలు తిని మృతిచెందాడు. రాజశేఖర్‌కు అప్పులు అధికంగా ఉండడంతో మనస్థాపం చెంది పంటలకు వినియోగించే విషపు గుళికలు తినడాన్ని గమనించిన చుట్టుపక్కలవారు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మోహన్ తెలిపారు.

టిప్పర్లు స్వాధీనం

పోరుమామిళ్ల, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ అధికారుల అనుమతి లేకుండా మట్టిని తరలిస్తున్న లోడు కలిగిన మూడు టిప్పర్లు, రెండు టిప్పర్లు ఖాళీ టిప్పర్లను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. శనివారం ఆరులేన్ల రహదారికి కొందరు ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తరలిస్తుండగా వాటిని స్వాధీనం చేసుకుని తహసీల్దారు కార్యాలయానికి తరలించారు. ఈ విషయమై తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ టిప్పర్లకు ఎలాంటి అనుమతులు లేవని, వాటిని మైనింగ్ అధికారులకు అప్పజెప్పనున్నట్లు ఆయన తెలిపారు.

ఏకాగ్రతతో డ్రైవింగ్ చేయాలి

రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపు సభలో జడ్జి స్వర్ణప్రసాద్



సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి స్వర్ణ ప్రసాద్

కడప మారుతీనగర్, ఫిబ్రవరి 15, (ఆంధ్రజ్యోతి): రోడ్డుపై ప్రయాణీకులతో బస్సు నడిపే సమయంలో ప్రతి డ్రైవర్ ఏకాగ్రతతో డ్రైవింగ్ చేయాలని జడ్జి స్వర్ణ ప్రసాద్ సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఆర్ఎం కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపు సభలో ఆయన మాట్లాడుతూ వాహనాల్లో రోడ్డుపై వెళ్లే సమయంలో సెల్‌ఫోన్‌లో మాట్లాడడం మంచిది కాదన్నారు. రెప్పపాటులో ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయని, అప్రమత్తంగా వుండాల్సిన బాధ్యత ప్రతి వాహన డ్రైవర్లపై వుందన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం చాలా ప్రమాదమన్నారు. కొందరు డ్రైవర్లు వాహనం ఎక్కే ముందు బాగానే వుంటారని, మార్గమధ్యలో ఎక్కడో ఒక చోట తాగి వాహనాలు నడపడం ఫ్యాషన్‌గా మారిందన్నారు. అలాంటి వారిపై చట్టపర చర్యలు తప్పవన్నారు. ఎస్పీ అశోక్‌కుమార్ మాట్లాడుతూ ప్రజల్లో ఆర్టీసీ పట్ల చాలా గౌరవం ఉందన్నారు. తాను కాలేజీకి వెళ్లే రోజుల్లో ఒక ఆర్టీసీ డ్రైవర్ పట్ల పూర్తి నమ్మకంతో అతను నడిపే బస్సులోనే ప్రయాణం చేశానన్నారు. అంతలా ఆర్టీసీ అన్నా, ఉద్యోగులన్నా విశ్వాసం వుందన్నారు. ఆర్టీసీ ఈడీ చంద్రశేఖర్, మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం టూ వీలర్ దారులే మృత్యువాత పడుతున్నారన్నారు. 306 రోజుల్లో జోన్ వ్యాప్తంగా గల 8 జిల్లాల్లో 233 ప్రమాదాలు జరిగాయన్నారు. ఇందులో 133 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. వీరిలో 55 మంది టూవీలర్ నడిపే వారుకాగా మరో 35 మంది పాదచారులున్నారన్నారు. అనంతరం ప్రమాద రహిత డ్రైవర్లుగా రాష్ట్ర, కడప జోనల్, జిల్లా, డిపో స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఆర్.ఎం. పి. గోపాల్‌రెడ్డి, ఆర్టీసీ అద్దెబస్సుల సంక్షేమ సంఘం నేత పాలగిరి బాస్కర్, ఆర్టీసీ అధికారులు గోవర్ధన్‌రెడ్డి, పలువురు ఆర్టీసీ అధికారులు, కండక్టర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.

గల్ఫ్ ఆశలు అనంతలోకాల్లో

గల్ఫ్ కెళ్లిన మూడునెలల్లోనే మృత్యువాత ● శోకసంద్రంలో కుటుంబం



విలపిస్తున్న కుటుంబ సభ్యులు, కువైట్ ఆస్పత్రిలో...

ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): పిల్లలు ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానాల్లో ఉండాలని ఆశయం అనం త లోకాల్లో కలిసింది. ఓబులవారిపల్లె మండలం చిన్నఓరం పాడు పంచాయతీ సీట కమ్మపల్లె హరిజనవాడ వాసి కొప్పల రవికుమార్(39) గల్ఫ్‌దేశంలో మృత్యువాత పడ్డాడు. కొప్పల పెంచలయ్యకు వ్యక్తికి ఇద్దరు కుమారులు. భార్య కొంతకాలం కిందట అనారోగ్యంతో మృతి చెందింది. వీరిలో రవికుమార్ ఇంటర్ చదివి పదేళ్ల కిందట కువైట్ వెళ్లి వచ్చాడు. అనంత రం వివాహం చేసుకుని పొలంలో తమలపాకు సాగు చేస్తూ జీవనాధారం కొరకు ఆటో, జీపు నడుపుతూ కుటుంబాన్ని పోషించేవాడు. ముగ్గురు పిల్లల చదువు కోసం డబ్బు సరిపోక వ్యవసాయాన్ని వదిలిపెట్టి, వాహనాలను అమ్మి 2024 నవం బరు 26న గల్ఫ్‌దేశానికి పయనమయ్యారు. అక్కడ షేక్ ఇంట్లో పనిచేస్తూ, మరికొంత డబ్బు వెచ్చించి బయట పను లు చేసేందుకు సిద్ధమై సెంట్రింగ్ పనులకు కుదిరాడు. కొన్ని రోజులుగా పనులకు వెళుతూ కష్టమైనా నెట్టుకొస్తుండేవాడు. పనులు చేసే క్రమంలో పని ప్రదేశంలో కాలుజారి కింద పడడంతో ఫిబ్రవరి 12న మృతిచెందాడు. దీంతో కువైట్‌లో ఉన్న తమ్ముడు శ్రీనివాసులు ద్వారా ఇంటివద్ద ఉన్న తండ్రి, కుటుంబ సభ్యులకు సమాచారం చేరవేశారు. కువైట్ నుంచి మూడు రోజుల అనంతరం శవాన్ని తీసుకుని తమ్ముడు శని వారం గ్రామానికి వచ్చాడు. విషయం తెలుసుకున్న కుటుంబీ కులు, భార్య తండ్రి, పిల్లలు శోకాలు చూపరులను కంటతడి పెట్టించింది. పిల్లల చదువు కోసం సంపాదించి వస్తానంటూ వెళ్లిన మూడు నెలలకే శవమై తిరిగి వస్తావా.. నాకు, నా పిల్ల లకు దిక్కెవరంటూ వెక్కి వెక్కి ఏడ్చిన ఆమెను ఓదార్చడం ఎవరివల్ల కాలేదు.

నేటి నుంచి ఏఐటీయూసీ జిల్లా మహాసభలు

రైల్వేకోడూరు, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): ఏఐటీయూసీ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తుమ్మల రాధాకృష్ణయ్య, సాంబశివ కోరారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో శనివారం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 16, 17 తేదీల్లో రైల్వే కోడూరులో నిర్వహించనున్న ఏఐటీయూసీ జిల్లా మహా సభలకు రాష్ట్ర ఏఐటీయూసీ అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్, రాష్ట్ర , సీపీఐ కార్యవర్గ సభ్యుడు జి. ఈశ్వరయ్య, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, ఉపాధ్యక్షుడు నాగ సుబ్బారెడ్డి హాజరౌతున్నట్లు తెలిపారు. మహా సభ ప్రదర్శన, అనంతరం ఎస్ఏఎల్‌సీ ఎయిడెడ్ పాఠశాల ఆవరణలో బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఏఐటీయూసీ నేతలు తుమ్మల క్రిష్ణచైతన్య, జయచంద్ర, యానాదయ్య తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతే లక్ష్యం

● స్వచ్ఛఆంధ్ర.. స్వర్ణ ఆంధ్ర దివస్ కార్యక్రమంలో వక్తల పిలుపు ● ర్యాలీలు, మానవహారాలు, ప్రతిజ్ఞలతో ప్రజలకు అవగాహన


ములకలచెరువులో ర్యాలీలో పాల్గొన్న టీడీపీ ఇన్‌చార్జి జయచంద్రారెడ్డి



మదనపల్లెలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు


నిమ్మనపల్లెలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మదనపల్లె టౌన్, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రతే లక్ష్యంగా ప్రజలు పగతిపథంలో పయనించాలని డీఎల్‌డీవో ఆమరనాథరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని బొమ్మనచెరువు గ్రామంలో స్వచ్ఛఆంధ్ర.. స్వర్ణ ఆంధ్ర దివస్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులతో మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎల్‌డీవో మాట్లాడుతూ చిన్నతనం నుంచి వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగమల్లి, ఉపాధి ఏపీవో సుబ్రమణ్యం, ఉపాధ్యాయులు, అంగన్‌వాడి సిబ్బంది పాల్గొన్నారు. స్వచ్ఛాంధ్ర లక్ష్యంగా విద్యార్థులు కృషి చేయాలని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ రామలింగారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఒంటిమిట్టపల్లెలో ఆదిత్య కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో తడిచెత్త, పొడిచెత్త సేకరించడంపై ప్రజలకు ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సతీష్‌బాబు, అరుణ్‌కుమార్‌రెడ్డి, అమరేశ్వర్, మంజుబాలాజి, విద్యార్థులు పాల్గొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు.

పీలేరులో: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమం శనివారం పీలేరులో అట్టహాసంగా జరిగింది. మండలంలో పనిచేస్తున్న అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, పలు పార్టీల ప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ, ఏపీ ట్రాన్స్‌కో సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అత్యంత పరిశుభ్రత కలిగిన రాష్ట్రంగా తీర్చి దిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నెలలో ప్రతి మూడవ శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజలను భాగస్వామ్యుల్ని చేయడం, పరిశుభ్రమైన వాతావరణం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణ, కాలుష్య ప్రభావాన్ని తగ్గించడం 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమ ప్రధాన లక్ష్యాలను వివరించారు. స్థానిక పంచాయతీ కార్యాలయం నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ చేపట్టి మానవ హారం నిర్వహించారు. అనంతరం చెత్త నిర్వహణను పకడ్బందీగా నిర్వహించి పర్యావరణాన్ని కాపాడుతామని ప్రతిజ్ఞ బూనారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో ట్రాన్స్‌కో ఈఈ చంద్రశేఖరరెడ్డి, ఎంఈవోలు లోకేశ్వర రెడ్డి, పద్మావతమ్మ, ఈవోపీఆర్‌డీ లతీఫ్ ఖాన్, ఎస్ఐ-2 లోకేశ్, టీడీపీ నేతలు పురం రామ్మూర్తి, రహంతుల్లా, నౌలాక్, బుజ్జు, బీజేపీ నాయకులు వెంకటరమణ, సుధారాణి, జనసేన నాయకులు కామిశెట్టి సుధాకర్, ఏపీ పంచాయతీ కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ధనాశి వెంకటరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

ములకలచెరువులో: స్వర్ణాంధ్ర స్వచ్ఛతతోనే సాధ్యమని తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి పేర్కొన్నారు. ములకలచెరువులో శనివారం జరిగిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమ ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం బస్టాండు సర్కిల్ నుంచి ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హరినారాయణ, ఎంఈవో వెంకటరమణ, ఏపీఎం మధు, టీడీపీ జిల్లా కార్యదర్శి యర్రగుడి సురేష్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కేవీ రమణ, నాయకులు భజంత్రి రామాంజులు, పాస్టర్ శ్రీనివాసులు, రసూల్, సుబ్బినాయుడు పాల్గొన్నారు.

పెద్దతిప్పసముద్రంలో: స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని ఎంపీడీవో అబ్దుల్ కలాం ఆజాద్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి నెల 3వ శనివారాన్ని స్వచ్ఛ దివస్‌గా ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా శనివారం స్థానిక పీటీఎంలోని బస్టాండు కూడలిలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి పట్టణ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండు కూడలిలో మానవహారంగా ఏర్పడి ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. స్థానిక సర్పంచ్ తమకశంకర, ఎంఈవో నారాయణ, వెలుగు ఏపీఎం హరి, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ బాలచంద్రాచారి, హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు, పీటీఎం మాజీ సర్పంచ్ రియాసత్ అలీఖాన్, పాల్గొన్నారు.

నిమ్మనపల్లిలో: మండలంలోని నిమ్మనపల్లి, తవళం పంచాయతిలలో స్వచ్ఛఆంధ్ర..స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని శనివారం ఎంపీడీవో పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో గ్రా సచివాలయ సిబ్బంది పరిశుభ్రతపై ర్యాలీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మిథున్‌చక్రవర్తి, ఏపీవో రమేష్, గుర్రప్ప పాల్గొన్నారు.

గుర్రంకొండలో: ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని జిల్లా దేవదాయశాఖ అధికారి విశ్వనాథ్ పేర్కొన్నారు. మండలంలోని చెర్లోపల్లె రెడ్డెమ్మకొండ ఆలయంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులు ఆలయం వద్ద పరిశుభ్రత పాటించేలా సిబ్బంది పని చేయాలన్నారు. అనంతరం పుష్కరిణి వద్ద పారిశుధ్య పనులను చేయించి ప్రతిజ్ఞ చేయించారు. ఈవో మంజుల, సిబ్బంది పాల్గొన్నారు.

బి.కొత్తకోటలో: ప్రజలందరూ పరిశుభ్రతను పాటించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని బి.కొత్తకోట కమ్యూనిటీ హెల్త్‌సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక సీహెచ్‌సీలో అవగాహన సదస్సు నిర్వహించారు. తడిచెత్త, పొడిచెత్త ఎక్కడపడితే అక్కడ వేయకూడదని, ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర బ్యానర్ చేతపట్టి ఆసుపత్రి ఎదుట ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఆరీఫుల్లా, ఫార్మసిస్ట్ సునీల్‌కుమార్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

రామసముద్రంలో: స్వర్ణ ఆంధ్రప్రదేశ్.. స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని అన్ని పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలలో పారిశుధ్య పనులు చేపట్టారు. మండల కేంద్రంలో ఎంపీడీవో భానుప్రసాద్, మండల టీడీపీ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌గౌడు, ఆధ్వర్యంలో అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, ర్యాలీగా వెళ్లి అంబేడ్కర్ సర్కిల్‌లో మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకుడు బందెల శివ, సమతా సేవ సంగ్ దళ్ అధ్యక్షుడు జయరాజ్, ఏపీ మోడల్ స్కూల్ చైర్మన్ బాలాజి, నాగరాజు, పీడీ చంద్ర, నారాయణ స్వామి, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీలు పాల్గొన్నారు.



పీలేరులో 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం



బి.కొత్తకోట సీహెచ్‌సీ ఎదుట ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య సిబ్బంది

చిన్నచిన్న తప్పులను సరిదిద్దుకోవాలి

● అధిష్ఠానం నిర్ణయమే శిరోధార్యం

● టీడీపీ రాజంపేట పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు చమర్తి


మాట్లాడుతున్న జగన్‌మోహన్ రాజు

మదనపల్లె టౌన్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): మదనపల్లె టీడీపీలో నాయకులు పొరపాటున చిన్న చిన్న తప్పులు చేశారని వాటిని సరిదిద్దుకోవాలని రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు పేర్కొన్నారు. శనివారం స్థానిక దేవతాన గర్‌లోని టీడీపీ పార్లమెంట్ కార్యాల యంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ టీడీపీ అధిష్ఠానం నిర్ణయమే అందరికి శిరో దార్యమన్నారు. కొన్ని సామాజిక న్యాయం పాటించేందుకు అక్కడక్కడ కూటమి కొత్త అభ్యర్థులకు టికెట్ కేటాయించిందని, ప్రజలు కూడా కూటమిని నమ్మి, వైసీపీ పాలన అరాచకాలను తరిమికొట్టేందుకు ఓట్లు వేసి గెలిపించారన్నారు. మదనపల్లెలో టీడీపీ ఒక్కటిగానే నిలబడి ప్రజలకు అభివృద్ధి, సంక్షేమాలను అందిస్తుందన్నారు. వైసీపీ అరాచకాలను అడ్డుకట్టి, వారు దోచుకున్న ప్రజలకు న్యాయం చేయడమే అజెండాగా పనిచేస్తామన్నారు. త్వరలో టీడీపీ కార్యకర్తలు, నాయకులతో మేమంతా ఒక్కటే అనే కార్యక్రమంలో భాగంగా జిల్లా మంత్రి, ఇన్‌చార్జి మంత్రి ఆధ్వర్యంలో కూటమి నాయకులతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తామన్నారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా సహకారంతో పనిచేస్తామన్నారు. తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్‌చినబాబు మాట్లాడుతూ కొన్ని కారణాలతో కొన్ని సంఘటనలు జరిగాయన్నారు. అన్నదమ్ముల మధ్య కొన్ని అపార్థాలు వస్తాయని, వాటిని తొలగించేందుకు పార్టీ అధిష్ఠానం ఎమ్మెల్యే షాజహాన్ బాషాను, తనను పిలిచి విచారించారన్నారు. అందరికి న్యాయం చేయాలని తాను అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లానన్నారు. మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలో కోటి సభ్యత్వాలు చేసుకున్నామన్నారు. కార్యక్రమంలో టీడీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు పి.సురేంద్రయాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొరస్వామి నాయుడు, అధికార ప్రతినిధి ఆర్‌జే వెంకటేశ్, టౌన్‌బ్యాంకు చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్, మండలాధ్యక్షుడు దేవరింటి శ్రీనివాసులు, మేకల రెడ్డిశేఖర్, రైతు విభాగం కార్యదర్శి రాటకొండ మధుబాబు పాల్గొన్నారు.

భక్తుల కోరిక మేరకు కోడెదూడ మార్పు


కోడెదూడకు పూజలు చేస్తున్న టీడీపీ నాయకులు

తంబళ్లపల్లె, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): తంబళ్లపల్లె మల్లయ్యకొండకు భక్తులు దానంగా ఇచ్చిన ఓ కోడెదూడ భక్తులను కుమ్ముతోందని కోరడంతోనే కొత్త దూడను తీసుకొచ్చినట్లు ఆలయ ఈవో మునిరాజ పేర్కొన్నారు. కాగా ఆలయ ఈవో ఎవరి అనుమతి లేకుండా ఏకపక్ష నిర్ణయంతో దూడను అమ్మివేశారని స్థానిక టీడీపీ నాయకులు పురుషోత్తం, వీరాంజినేయులు, వెంకట్రమణ పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయితే భక్తులను కుమ్ముతుండటంతో స్థానికులు, భక్తుల సూచనల మేరకు దూడను విక్రయించామని దాని స్థానంలో మరో మంచి దూడను కొనుగోలు చేస్తామని ఈవో ప్రకటించారు. ఇదిలా ఉండగా శనివారం టీడీపీ నాయకులు కొందరు కొత్త కోడెదూడను తీసుకుని తంబళ్లపల్లెలో ఊరేగింపుగా మల్లయ్యకొండకు తీసుకువెళ్లి పూజలు నిర్వహించి గోవుల వద్ద వదిలిపెట్టారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి,సిద్దమ్మ, ఉత్తమ్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, సోము శేఖర్, ఆదిరెడ్డి, బీఎంఆర్ రెడ్డప్ప, మ్యూజికల్ శివ, మణి, జగదీష్, నరేంద్రనాయుడు, రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం


ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె టౌన్, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే నివాసం వద్ద టీడీపీ అధిష్ఠానం ఆదేశాను సారం ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని టీడీపీ ఎమ్మెల్యేల పనితీరుపై చంద్రబాబు ఆరా తీస్తున్నారని, ఇందులో భాగంగా ఎమ్మెల్యేలు ప్రతి వారం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రతి శని వారం ప్రజాసమస్యల పరిష్కార కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా మున్సిపల్, రెవెన్యూ, పోలీసు, వైద్యశాఖ అధికారులు ఈ కార్యక్రమంలో అందుబాటు లో ఉంటూ ఎప్పటికప్పుడు చిన్నచిన్న సమస్యలు పరిష్కరిస్తామన్నారు. గత వైసీపీ ప్రభుత్వ నిర్వాకంతో మున్సిపల్ నిధులన్నీ సీఎంఎఫ్ఎస్ కింద వెళ్లిపోతున్నాయని, ఈ సమస్యను మార్చి నెలలో పరిష్కరిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. గ్రామ పంచాయతీల్లో అందుబాటులో ఉన్న నిధులతో సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. మూడు గంటల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమంలో 270 మంది పలు సమస్యలపై ఎమ్మెల్యేకు అర్జీలు అందజేశారు. వాటిని సంబంధిత అధికారులకు పంపి, సకాలంలో పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమీల, ఆర్ఐ శేషాద్రిరావు, సీడీపీవో సుజాత, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన


రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్న కురవంక సర్పంచ్ చలపతి

మదనపల్లె టౌన్, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): మదనపల్లె మండలం కురవంక గ్రామ పంచాయతీలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. శనివారం కురవంక సర్పంచ్ చిప్పిలి చలపతి ఆధ్వర్యంలో స్వాస్థ్య ఆస్పత్రి వైద్య బృందం ఉచిత వైద్య శిబిరం నిర్వహిం చారు. ఇందులో భాగంగా వైద్య శిబి రాని కి వచ్చిన ప్రజలకు బీపీ, మధుమేహం, థైరాయిడ్ పరీక్షలు నిర్వహించి, ఎముకల బలహీనత, మహిళల సమస్యలు పరీక్షించారు. అవసరమైన వారికి వారం రోజులకు సరిపడా మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు నాగరాజ, శివారెడ్డి, పవన్, పునీత్ తదితరులు పాల్గొన్నారు.

తంబళ్లపల్లె సమస్యలు పరిష్కరించండి

ములకలచెరువు, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి):తంబళ్లపల్లె నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలని తంబళపల్లె నియోజవర్గ టీడీపీ ఇన్‌చార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి కలెక్టర్ చామకూరి శ్రీధర్‌ని కోరారు. ఈ మేరకు శనివారం ఆయన జిల్లా కేంద్రమైన రాయచోటిలో జిల్లా కలెక్టర్‌ను కలిసి సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలని కోరారు. ఆయన వెంట నియోజకవర్గ ప్రచార సమన్వయకర్త సీడు మల్లికార్జుననాయుడు ఉన్నారు.

రైతులకు విశిష్ట సంఖ్య రిజిస్ట్రేషన్ తప్పనిసరి

వాల్మీకిపురం, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): రైతులందరూ తప్పనిసరిగా రైతు విశిష్ట సంఖ్య (ఫార్మర్ రిజిస్ట్రేషన్) చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి హేమలత పేర్కొన్నారు. ఈనెల 25వ తేదీలోపు వాల్మీకిపురం మండలంలోని రైతులందరూ వారికి సంబంధించిన రైతు సేవా కేంద్రాలలో అధికారులను సంప్రదించాలన్నారు. భూమి పాసుపుస్తకం లేక వన్‌బీ, ఆధార్ కార్డు, ఆధార్ నెంబరుకు లింక్ అయి ఉన్న ఫోన్ నెంబరులు తీసుకుని సంప్రదించాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకుంటేనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి


మహిళలకు చెక్కు అందజేస్తున్న బ్యాంకు అధికారులు, ఏపీఎం

పీలేరు, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): డ్వాక్రా సంఘాల ద్వారా అందుతున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ పరశురాం నాయక్ మహిళలకు సూచించారు. పీలేరు వెలుగు కార్యాలయంలో శనివారం యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో మెగా రుణమేళా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందిన రుణాన్ని జీవనోపాధుల అభివృద్ధికి ఉపయోగించాలన్నారు. ఏపీఎం జవహర్ బాషా మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు రుణాలను సద్వినియోగం చేసుకుని లక్షాధికారులుగా ఎదగాలన్నారు. అదే సమయంలో రుణాల చెల్లింపులోనూ క్రమశిక్షణ పాటించాలన్నారు. అనంతరం బ్యాంకు అధికారులు పీలేరు మండలంలోని పలు సంఘాలకు రూ.2 కోట్ల మేర రుణాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ పీలేరు శాఖ మేనేజర్ రమణ, ఫీల్డ్ ఆఫీసర్ తేజా రెడ్డి, సీసీలు, సంఘమిత్రలు, తదితరులు పాల్గొన్నారు.

నీటిఎద్దడి నివారణకు సమష్టి కృషి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో ఉపేంద్రరెడ్డి

తంబళ్లపల్లె, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో నీటిఎద్దడి తలెత్తకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో సమష్టిగా కృషి చేద్దామని ఎంపీడీవో ఉపేంద్రరెడ్డి కోరారు. గతంలో రెండు సార్లు వాయిదా పడిన తంబళ్లపల్లె మండల సర్వసభ్య సమావేశం శనివారం ప్రశాంతంగా ముగిసింది. అప్రజాస్వామికంగా, దొడ్డిదారిలో ఏకగ్రీవంగా ఎన్నికైన వైసీపీ ప్రజాప్రతినిధులకు మండల సమావేశంలో పాల్గొనే అర్హత లేదని కూటమి నాయకులు, కార్యకర్తలు మండల సమావేశాలు జరగకుండా అడ్డుకుంటూ వస్తున్నారు. రెండు సార్లు సమావేశం నిర్వహించాలని అధికారులు తేదీలు నిర్ణయించినా కూటమి నేతలు నిరసనలు చేయడం, వైసీపీ ప్రజాప్రతినిధులు సభకు హాజరు కాకపోవడంతో వాయిదా పడిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో టీడీపీ నుంచి ఆరుగురు, జనసేన నుంచి ఒకరికి మండల సమావేశానికి ఎంపీడీవో ఉపేంద్రరెడ్డి అనుమతి ఇవ్వడంతో శనివారం ఎంపీపీ అనసూయమ్మ అధ్యక్షతన సమావేశం సజావుగా జరిగింది. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామాలలో నెలకొన్న తాగు నీరు, రోడ్లు, విద్యుత్ తదితర సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. ఎంపీడీవో కార్యా లయం వద్ద ఎస్ఐ లోకేష్‌రెడ్డి ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్యామలమ్మ, కరీం, ప్రత్యేక ఆహ్వానితుడు జమాల్ బాషా, టీడీపీ మండలాధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి బేరిశీన, రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షుడు తులసీధర్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి నాయుడు, మాజీ జడ్పీటీసీ రామచంద్ర, రెడ్డప్ప, మండల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

లారీ ఢీకొని వృద్ధురాలు దుర్మరణం

వాల్మీకిపురం, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): లారీ ఢీకొని ఎం.మునెమ్మ(70) అనే వృద్ధురాలు మృతి చెందిన సంఘటన చింతపర్తి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు చింతపర్తి గ్రామం బీసీ కాలనీకి చెందిన ఎం.మునెమ్మ శనివారం స్థానిక టమోటా మార్కెట్ యార్డు సమీపంలో రోడ్డు దాటుతుండగా అదే సమయానికి తిరుపతి నుంచి అనంతపురం వైపు వెళ్తున్న ఏపీ05టీబీ8859 నెంబరు గల లారీ అతివేగంగా వచ్చి ఢీకొనగా మునెమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ సంఘటనా స్థలం నుంచి పరారయ్యాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వాల్మీకిపురం ప్రభుత్వాస్పత్రికి తరలించి ఎస్ఐ శ్రీహరి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

పెద్దమండ్యం, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): పెద్దమండ్యం మండలంలోని బండమీదపల్లె శివారులో పేకాట ఆడుతున్న 15 మందిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ రమణ తెలిపారు. పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో శనివారం తమ సిబ్బందితో శిబిరం పై దాడి చేసి, నిందితులను అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి వద్ద నుంచి రూ.2.20 లక్షల నగదు, 14 మొబైల్ ఫోన్లు, 16 ద్విచక్రవాహనాలను సైతం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

మామిడి తోటకు నిప్పు

రామసముద్రం, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని పైగడ్డ గ్రామ సమీపంలో ఉన్న బలసముద్రం సమీపంలో జి.బాయప్పకు చెందిన మామిడి తోట అగ్ని ప్రమాదానికి గురైంది. ఈ అగ్ని ప్రమాదంలో మామిడి చెట్లు, నీలగిరిచెట్లు, డ్రిప్పు పైపులు అగ్ని ప్రమాదానికి గురైనట్లు రైతు బాయప్ప తెలిపారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడం వల్ల అగ్ని ప్రమాదం జరిగిఉంటుందని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.10వేల ఆస్తినష్టం జరిగినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు, కే.సురేష్‌బాబు, సుబ్రహ్మణ్యం, పి.ప్రసాద్, పి.వినోద్‌కుమార్, పాల్గొన్నారు.

ఘనంగా సీటీఎం జాతర పగటి తిరునాళ్లు


అలంకరణలో అమ్మవారు


జాతర ఉత్సవాలలో పాల్గొన్న ఆలయ కమిటీ నిర్వాహకులు

మదనపల్లె అర్బన్, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): మదనపల్లె మండలం, సీటీఎం గ్రామంలో వెలసిన నలవీరగంగాభవానీ జాతర ఉత్సవాల్లో భాగంగా శనివారం పగలు తిరుణాల ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు సీటీఎం సర్పంచ్ సగినాల ఆనందపార్థసారథి, వెలుగు చంద్ర, పారపట్ల సురేంద్రరెడ్డి, పొగాకు వీరప్రతాప్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేకంగా అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. తిరుణాలను చూడడానికి వేలాదిగా ప్రజలు మదనపల్లె మండలం నుంచే కాకుండా చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలతోపాటు కర్ణాటక, తమిళనాడు , తెలంగాణా రాష్ట్రాల నుంచి తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు గంటల కొలది వేచి ఉండాల్సి వచ్చింది. జాతర సందర్భంగా సూమారు 70 చాందినిబండ్లు, 50 టెంకాయపట్ల బండ్లు, 20 అన్నం బండ్లు తరలి వచ్చి శనివారం మధ్యాహ్నం వరకు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశాయి. సీటీఎంలోని హరి డిఫెన్స్ అకాడమీవారు 40మంది వలంటీర్లను ఏర్పాటు చేసి ఆలయంలో సేవలందించారు. మదనపల్లె తాలుకా పోలీసులు ఎలాంటి సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తును నిర్వహించారు ఆదివారం దోపు తిరుణాలతో గంగమ్మజాతర ముగుస్తుందని ఆలయకమిటీ సభ్యులు పేర్కొన్నారు. మరుసటిరోజు నుంచి సీటీఎంలో గొప్ప ఎద్దులపరుష ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

గంగమ్మను దర్శించుకున్న శ్రీరామ్‌చినబాబు

మదనపల్లె టౌన్, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి: మదనపల్లె మండలం సీటీఎంలో వెలసిన నలవీర గంగమ్మ జాతరలో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్‌చినబాబు గంగమ్మను దర్శించుకున్నారు. శనివారం పగలు తిరుణాళ్ల సందర్భంగా పెద్దసంఖ్యలో వచ్చిన టీడీపీ నాయకులు, కార్యకర్తల మధ్య చినబాబు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట టీడీపీ నాయకులు యోగేంద్రబాబు, దొరస్వామినాయుడు, మహబూబ్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



పెద్దతిప్పసముద్రం ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రమైన పీటీఎంలోని ప్రసన్న పార్వతీ సమేత విరూపా క్షేశ్వర స్వామి ఆలయంలో శనివారం సనగరం పట్టాభిరామ య్య అధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆంజనే యస్వామి విగ్రహానికి సంప్రోక్షణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీటీఎంకు చెందిన ఆధ్యాత్మికవేత్త అయిన సన గరం పట్టాబిరామయ్య కుమారుడైన నరసింహ శర్మ, శ్వేత దంపతులు రూ. 70 వేలు వెచ్చించి ఆలయా నికి నూతన ఆంజనేయ స్వామి విగ్రహాన్ని వితరణ చేశారు. దీంతో శనివారం ఉదయం స్వామి వారికి కర్ణాటక రాష్ట్రానికి చెందిన వేదపండితులచే పంచామృతాభిషేకం, నిర్వహించిన అనంతరం తమల పాకులతో ప్రత్యేకంగా అలంకరించి వడమాల నిర్వహించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలతో పాటుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంప్రోక్షణ కార్యక్రమానికి పీటీఎంతో పాటు సమీప గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

టమోటా కట్టెలకు నిప్పు.. రూ. 1.50 లక్షల ఆస్తి నష్టం

బి.కొత్తకోట, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): బి.కొత్తకోట మండలం మొటుకుపల్లి పంచాయతీ పరిధిలోని బద్దిపల్లె వద్ద శుక్రవారం అర్ధరాత్రి టమోటా కట్టెలు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఈ ఘటనలో స్థానిక రైతు టమోటా పంటకు నాటేందుకు నిల్వ ఉంచిన మూడు ట్రాక్టర్ల లోడ్‌ల టమోటా కట్టెలు ప్రమాదంలో కాలిపోయాయి. తన పొలంలో ఓ చోట భద్రపరచిన టమోటా కట్టెలను గుర్తు తెలియని వ్యక్తులు కావాలనే కాల్చేశారని బాధితరైతు మొటుకుశివ తెలిపారు. ఈ ఘటనతో రూ1.50లక్షలు నష్టం వాటిల్లినట్లు ఆయన వాపోయారు.

నరసింహస్వామికి పూజలు

గుర్రంకొండ, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యో తి): మండలంలోని తరిగొండ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో శనివారం స్వామి వారికి అర్చకులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఉదయాన్నే ఆలయంలో అర్చన, పంచామృతాభిషేకం, విశేష పూజలను చేశారు. అనంతరం ఉత్సవ మూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అర్చకులు తదితరులు పాల్గొన్నారు.